కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

ఆదివారం 10, మార్చి 2024 — 16 పేజీలు


## రాష్ట్రంలోని 65 ఐటిఐలో స్కిల్లింగ్ సెంటర్లు

- టాటా టెక్నాలజీతో ప్రభుత్వం ఒప్పందం - ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు

2లో...



మంథని - ప్రభాతవార్త: రాష్ట్రంలోని 65 ఐటిఐ లలోని విద్యార్థులకోసం ఆధునాతన నైపుణ్య శిక్షణా కేంద్రాలు (స్కిల్లింగ్ సెంటర్లు) ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా గ్రూప్ కంపెనీ టెక్నాలజీ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు.



# ఉపాధి పనులు ఇష్టారాజ్యం

- అధికారుల పర్యవేక్షణ కరువు
- ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండానే పనులు
- ఆసక్తి చూపని కూలీలు
- అవగాహన కల్పించని అధికారులు

2 లో..

కోనరావుపేట, ప్రభాతవార్త: పల్లెల్లో వలసలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకం అధికారుల నిర్లక్ష్యానికి నీరుగారిపోతుంది. పనులు జరుగుతున్న సమయంలో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కూలీలు ఇష్టారాజ్యంగా పనులు చేస్తున్నారు. చేసిన పనులకు కూలీ డబ్బులు రాక ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా క్షేత్ర స్థాయిలో పనులు సక్రమంగా నిర్వహించేలా చూసే ఫీల్డ్ అసిస్టెంట్ లేకుండా పనులు చేపట్టడం వల్ల అక్రమాలు జరిగే అవకశాలు ఉన్నాయి.

# పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్‌ను గెలిపించాలి



2 లో..

12న కరీంనగర్ కదనబేరిని విజయవంతం చేయాలి

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామరావు

సిరిసిల్ల బ్యూరో, మార్చి 09, ప్రభాతవార్త: వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా బోయినపల్లి వినోద్ కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపునిచ్చారు.





## నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు

నలుగురు నిందితుల అరెస్టు, పరారీలో మరో ఇద్దరు నిందితులు

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : నకిలీ సర్టిఫికేట్ల ముఠాను పట్టుకొని అరెస్టు చేసినట్లు జగిత్యాల ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు.

2లో...



## భూ నిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూడండి

- భూసేకరణ పనులు స్పీడప్ చేయండి
- నష్టపరిహారం త్వరగా అందేలా చూడండి
- అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త: నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా భూములు, ఇండ్లు కోల్పోతున్న నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.

2లో...

# మోడీ పాలనతోనే దేశానికి శ్రీరామరక్ష



2 లో..

కేసీఆర్ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్ప

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు పెద్ద మోసం

రెండో విడత ప్రజాహిత యాత్రలో బండి సంజయ్

రామడుగు ప్రభాతవార్త: దేశ ప్రధాని నరేంద్రమోడి పాలనలో దేశం సుభిక్షంగా ఉందని మోదీ గెలిస్తేనే దేశానికి శ్రీరామరక్ష అని కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజేపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్ పేర్కొన్నారు.

# నకిలీ సర్టిఫికేట్ల ముఠా గుట్టు రట్టు

మొదటి పేజి తురువాయి..

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ జైన గ్రామానికి చెందిన కొడిదల మహేష్ అనే వ్యక్తి గల్ఫ్ దేశం వెళ్లుటకు పాస్‌పోర్టు అవసరం ఉండగా దానికొరకు అతనికి పదవ తరగతి సర్టిఫికేట్ అవసరం ఉండగా అతను తొమ్మిదవ తరగతి వరకే చదివినాడు. మహేష్ తనకు పాస్‌పోర్టు పొందుటకు పదవ తరగతి సర్టిఫికేట్ అవసరం ఉందని జైన గ్రామానికి చెందిన కొక్కరకని చంద్రయ్య అలియాస్ చందుకు తెలుపగా అతను తన దగ్గరి బంధవు అయిన బత్తినోజు రజిత అను ఆమె నకిలీ సర్టిఫికేట్‌లను ఇప్పిస్తుందని తెలుసుకొని కొక్కరకని చంద్రయ్య రజితకు ఫోన్ చేయగా తన నకిలీ సర్టిఫికేట్ ఇస్తాను దానికి బదులు 30 వేలు ఇవ్వమనగా కొక్కరకని చంద్రయ్య 28 వేలు ఇస్తామని చెప్పగా దానికి రజిత అంగీకారం తెలుపగా,చంద్రయ్య మహేష్ యొక్క ఆధార్‌కార్డు,పూర్తి వివరాలు చంద్రయ్య తన ఫోన్‌నెంబర్ ద్వారా రజిత ఫోన్‌కు పంపి,చంద్రయ్య రజితకు తన ఫోన్‌పే నుండి రజిత ఫోన్‌పే అయినకు 28 వేలు పంపించాడు.27 రోజుల తరువాత రజిత నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్,రూల్ నెంబర్ 160097125873 గల నకిలీ ఓపెన్ ఎస్ఎస్‌సి సర్టిపికేట్స్ ఇప్పించింది.మహేష్ ఇసిఎన్ఆర్ పాస్‌పోర్టు కొరకు అప్లై చేసుకోగా ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ ఆర్.నర్సింగరావు పాస్‌పోర్టు ఎంక్వయిరీకి వెళ్లగా ఎంక్వయిరీలో అట్టి సర్టిపికేట్ నకిలీ అని తేలిందని అన్నారు.పూర్తిగా విచారించగా బత్తినోజు రజిత బత్తినోజు శ్రావణ్‌కుమార్ అనువారు బార్యబర్తలు వీరిద్దరూ రబిరాయ్ రజితకు ఫోన్ చేసి,మీరు డిగ్రీ చేసుకున్న మీరు అనుకున్న డిగ్రీ సర్టిఫికేట్ తయారుచేసి ఇస్తాను.ఈ సర్టిఫికేట్ ఒరిజినల్ గా ఉంటుందని,దీనిని ఎవ్వరూ గుర్తు పట్టరని,30 వేల నుండి 60 వేల వరకు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ సర్టిఫికేట్ డబ్బులు తీసుకొని వారి యొక్క పేరు,వివరాలు వారికి అవసరమైన డిగ్రీ సర్టిఫికేట్ వారు కోరుకున్న యూనివర్సిటి నుండి కోరుకున్న సంవత్సరం,ఆ వ్యక్తి ఫోటో వాట్సాప్ ద్వారా తెప్పించుకొని ఆ వివరాలను రబిరాయ్ బరహాంపూర్,పశ్చిమబెంగాల్ రాష్ట్రం అనే వ్యక్తి యొక్క వాట్సాప్ నెంబర్‌కు రజిత యొక్క వాట్సాప్ నెంబర్ నుండి పంపగా లక్ష్మిరాయ్ టిడిడిసి కొరియర్ ద్వారా వీరు చెప్పిన అడ్రస్‌కు నకిలీ సర్టిఫికేట్‌లు వచ్చిన వెంటనే వీరు తీసుకున్న డబ్బులలో వీరు సంగం ఉంచుకొని మిగితా సగం డబ్బులు రబిరాయ్ తల్లి లక్ష్మిబాయ్ అకౌంట్‌కు పంపేవారు.అలా ఈ



మూడు మూడు సంవత్సరాల్లో సుమారు 100 మందికి పైగా నకిలీ సర్టిఫికేట్‌లు ఇప్పించినట్లు తెలిపారు.ఒక్కో సర్టిఫికేట్స్‌కు సుమారు 1 లక్ష 30 వేల వరకు కూడా తీసుకున్నారు.శనివారం నిందితులను జైన గ్రామం,దర్మపురి మండలం రాంనగర్ కరీంనగర్‌లో వారి ఇంటి దగ్గర ఉండగా దర్మపురి సిఐ,రాంనర్సింహారెడ్డి,ధర్మపురి ఎస్సై పి.ఉదయ్‌కుమార్,సిబ్బంది నిందితులను పట్టుకొని నిందితుల వద్ద నుండి 395 నకిలీ సర్టిపికేట్‌లు,ఐదు సెల్‌ఫోన్లు,1 మోటార్ సైకిల్,1 లాప్‌టాప్‌లు,1 సిపియు,25 వేలు నగదు స్వాధీనపరుచుకున్నారు.ఇప్పటి వరకు దాదాపు 15.41 లక్షల రూపాయలు రబిరాయ్‌కు రజిత ఫోన్‌పే ద్వారా పంపింది.కామెర బత్తనోజు రజిత,రాంనగర్,కరీంనగర్,బత్తినోజు శ్రావణ్‌కుమార్,రాంనగర్,కరీంనగర్,కొడిదాల మహేష్ణ గ్రామం ధర్మపురి మండలం,కొక్కరకని చంద్రయ్య,జైనగ్రామం,ధర్మపురి మండలం,పరారీలో ఉన్న నిందితుల వివరాలు.. రబీరాయ్ బరహంపూర్,పశ్చి బెంగాల్ రాష్ట్రం,లక్ష్మిబాయ్ బరంహపూర్ పశ్చిమ బెంగాల్ రాష్ట్రం వారన్నారు.నిందితులను పట్టుకొని 395 నకిలీ సర్టిఫికేట్లను సీజ్ చేయడంలో చాకచక్యంగా వ్యవహరించిన జగిత్యాల డిఎస్పీ డి.రఘుచందర్,సిసిఎస్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి,ధర్మపురి ఎస్సై ఉదయ్‌కుమార్, సిసిఎస్ ఎస్సై ఎ.నరేష్‌కుమార్,ఎస్బీ హెడ్ కానిస్టేబుల్ ఆర్.నర్సింగరావవు, కానిస్టేబుల్‌లు జె.నవీన్‌కుమార్ ఎం.రమేష్,కె.వేణు,సిసిఎస్ కానిస్టేబుల్‌లు సిబ్బంది రమేష్, వినోద్‌లను జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అభినందించారు.

# మోడీ పాలనతోనే దేశానికి శ్రీరామరక్ష

మొదటి పేజి తురువాయి..

రెండో విడత ప్రజాహిత యాత్రలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంబోత్సవాలు వంటి కార్యక్రమాలకు హజరయ్యారు. మొదటగా మండల కేంద్రంలో విద్యానగర్ యువకులు ఏర్పాటు చేసిన చత్రపతి శివాజి విగ్రహానికి పూలామాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తుపాకి రాముడు కెసిఆర్ పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా తయారు చేసి ప్రస్తుతం ఫామ్ హౌస్‌లో రెస్టు తీసుకుంటున్నారని విమర్శించారు. నరేంద్రమోడి నాయకత్వంలో దేశంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజానీకానికి అందిస్తున్నామని ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం తరుపున తాను మంజూరు చేయించిన సంక్షేమ పథకాల నిధుల వివరాలు ప్రజలకు వివరించారు. ప్రజా పాలన అందిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పారీట వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు. మరికొద్ది రోజులు అగితే ఎన్నికల కోడ్ పేరుతో డ్రామాలు అడుతారని మహిళలకు 2500 రూపాయలు రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. పేదలకు ఉపాధి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు రైతులకు సబ్సిడి ఎరువులు సాగునీటి సౌకర్యాలు కల్పించడం కోసం బిజెపి పార్టీ నేతలు ఎన్నో ఉద్యమాలు చేసే కెసిఆర్ ప్రభుత్వం వందల సంఖ్యలో కేసులు బనాయించి జైల్లో వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి కేంద్ర నాయకత్వం రైతుల పంటలకు గిట్టుబాటు ధర ఎరువుల బస్తాలపైన డెబ్బై శాతం సబ్సిడి ఇస్తుందని గుర్తు చేశారు. మహిళ దినోత్సవం సందర్భంగా గ్యాస్ సిలిండర్‌పై 100 రూపాయలు తగ్గించారని తెలిపారు. కేంద్రంలో ముచ్చటగా



మూడోసారి నరేంద్రమోడి ప్రధానమంత్రి అవుతారని అందులో ఎలాంటి సందేహం లేదని ఒకవేళ మోడి ప్రభుత్వం ఏర్పాటు కాకుంటే ప్రజలకు అందాల్సిన సంక్షేమ పథకాలు ఉద్యోగాలు, డబ్బులు రాకుండా పోతాయన్నారు. కాగా మండల కేంద్రానికి చెందిన బిజేపి సీనియర్ నాయకులు డబుల్ కార్ రాజును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యుల ద్వారా తెల్సుకున్నారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, మండల బిజేపి పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కర్ణాకర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యాక్షులు మ్యాకల ప్రభాకర్ యాదవ్ సీనియర్ నాయకులు జిన్నారం విద్యాసాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రాంకిషన్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్, చంటి జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులు ఇష్టారాజ్యం

మొదటి పేజి తురువాయి..

కూలీలు చెరువులో తవ్విన మట్టిని పక్కనే పోసిన పట్టించుకునే వారే కరువయ్యారు. కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలోని సర్వాయి చెరువులో కొద్ది రోజులుగా ఉపాధి హామీ పనులు జరుగుతున్నాయి. ఇక్కడ పని చేసే ఫీల్డ్ అసిస్టెంట్ బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశానికి యేడాది క్రితం వలస వెళ్లాడు. అప్పటి నుంచి మండలాధికారులు ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియామకం చెపట్టకుండా మేటితో పనులను వెళ్ల తీసుకవస్తున్నారు. పనులు నిర్వహణ పై అవగహన లేని వ్యక్తి పనులు నిర్వహించడం,కూలీలతో పనులు సక్రమంగా చేయించకపోవడంతో శ్రమకు తగ్గ కూలీడబ్బులు రాకపోవడంతో నష్టపోతున్నారు.అంతేకాకుండా ఫీల్డ్ అసిస్టెంట్ వచ్చే వరకు కొత్తవారి నియామం చేపట్టకుండా అధికారులు ఇతరులతో పనులు చేస్తారని స్థానికులు ఆరోపించడం పలు అనుమానాలకు తావిస్తుంది. మేజర్ గ్రామ పంచాయతీ కావడంతో ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పనుల్లో పాల్గొనాల్సి ఉండగా, కేవలం 40 మంది కూలీలు మాత్రమే హాజరు అవుతున్నారు. గతంలో పనులు చేసిన కూలీ డబ్బులు రాలేదనీ, అందుకే కూలీలు పనులకు రావడం లేదని హాజరైనా కూలీలు చెబుతున్నారు. నెల రోజుల క్రితం సోషల్ అడిట్ సభ్యులు ప్రతి ఇంటికి వచ్చి కూలీ డబ్బులు రాలేని వారి వివరాలను సేకరించి ప్రజావేదికలో నివేధించినప్పటికి, ఇప్పటి వరకు ఆ డబ్బులు రాలేదనీ కూలీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అయితే కొద్ది రోజులుగా సాగుతున్న పనుల్లో మేటికి అవగహన లేకపోవడంతో పనులు సక్రమంగా చేయించడం లేదు. చెరువులో తవ్విన మట్టిని, కట్ట లేవల్ పెంచడం, వెడల్పు చేయించాల్సి ఉంటుంది. కానీ కూలీలతో తవ్విన మట్టిని కట్టకు ఉన్న రాయి కట్టడం ఉన్న ప్రదేశంలో పోస్తున్నారు. వచ్చే వానకాలంలో చెరువు నిండి పోసిన మట్టి కొట్టుకపోతుంది. దీంతో సోషల్ అడిట్ సమయంలో కొలతలు సరిగ్గా రాకపోవడంతో కూలీలకు వెతనాల్లో కొతలు పడే ప్రమాదం ఉంది. దీంతో కూలీల శ్రమ దోపిడికి గురవుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు.ఇదంతా నిత్యం పనులు జరిగే ప్రదేశంలో ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌లు చూసుకోవాల్సి ఉండగా, అటువైపు కన్నెత్తి చూసే వారే కరువయ్యారు. ఇలా ప్రభుత్వ ధనం వృధా చేయడంతో పాటు కూలీల శ్రమను దోచుకునే ప్రయత్నం జరుగుతోంది. అంతేకాకుండా ఉపాధి పనుల నిర్వహణ కోసం గ్రామ పంచాయతీ అధ్వర్యంలో సభలు ఏర్పాటు చేసి, కూలీలకు పనులు కల్పించేలా తీర్మాణాలు చేయాల్సి ఉంటుంది. వాటిని సైతం అధికారులు విస్మరించారనీ కూలీలు ఆరోపిస్తున్నారు. గత యేడాది చేసిన పనుల పైసల్ కొందరికి రాకపోయే సరికి, ఆ డబ్బులు ఎవరిని అడుగాలో తెలియడం లేదని, అందుకే పనులు రాకుండా వ్యవసాయ కూలీ పనులకు వెళ్లుతున్నారని తోటి కూలీలు చెబుతున్నారు.పనులు జరిగే ప్రదేశంలో కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు పర్యవేక్షించి, సక్రమంగా పనులు జరిగేలా చూడడంతో పాటు స్థానికంగా ఫీల్డ్ అసిస్టెంట్‌ను నియామించాలని కూలీలు,స్థానికులు కోరుతున్నారు.

# రాష్ట్రంలోని 65 ఐటిఐలో స్కిల్లింగ్ సెంటర్లు

మొదటి పేజి తురువాయి..

శనివారం సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలతో కలసి ఆయన టాటా టెక్నాలజీ ప్రతినిధులతో ప్రభుత్వం ఒప ్పందం చేసుకుని ఎంఒయూ చేసుకున్నట్లు తెలిపారు. ఈ ఒప్పందంతో రాష్ట్రంలోని ప్రభుత్వ ఐటిఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయనున్నట్లు మంత్రి తెలిపారు. కొత్త టెక్నాలజీతో 2024 విద్యా సంవత్సరంలోనే 9 లాంగ్ టర్మ్, 23 షార్ట్‌టర్మ్ కోర్సులతో పాటు విద్యార్థుల్లో నైపుణ్యాల మధ్య అంతరాన్ని తగ్గించే బ్రిడ్జి కోర్సుల నిర్వాహణ కోసం ఈ ఒప్పందం ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతికుమారితో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్‌ను గెలిపించాలి

మొదటి పేజి తురువాయి..

శనివారం వీర్నపల్లి, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రాల్లో జరిగిన కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నాపై కోపంతో కొద్ది మెజారిటీ తగ్గించారని పార్లమెంట్ ఎన్నికల్లో నాకంటే అధిక మెజారిటీ ఇచ్చి గెలిపించాలన్నారు. బండి సంజయ్‌కు బుద్ధి చెప్పాలంటే వినోద్ కుమార్ ఎక్కువ మెజారిటీ ఇవ్వాలని చెప్పారు. ఎంపీగా ఉన్న బండి సంజయ్ వీర్నపల్లికి ఒక్క రూపాయి కూడ ఇవ్వలేదని విమర్శించారు. పార్లమెంట్‌లో మాట్లాడాలంటే బండికి హిందీ, ఇంగ్లీషు రాదని ఎలా మాట్లాడుతారని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో బండి సంజయ్ హాజరు శాతం ఐదు మాత్రమేనని తెలిపారు. బిజెపి దేవుళ్ల పేరుతో ఓట్ల రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. గతంలో వీర్నపల్లిని వినోద్ కుమార్ దత్తత తీసుకుని అభివృద్ధి చేశారని తెలిపారు. కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి వినోద్ కుమార్‌కు ఓట్లు వేసి గెలుపించుకోవాలని కెటిఆర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కళ్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని ఆ పార్టీ ఇచ్చిన హామీలను లెక్కబెడితే 120 వచ్చాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను గుర్తు చేస్తే ఇపుడే సిఎం కుర్చీలో కూర్చున్నామని సిఎం రేవంత్ రెడ్డి అంటున్నారని తెలిపారు. పంటలకు నీళ్ల ఇచ్చే అవకాశం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం లేదని విమర్శించారు. ప్రస్తుతం కాలం తెచ్చిన కరువు కాదని కాంగ్రెస్ పార్టీ తెచ్చిన కరువని తాను లెక్కలతో చెబుతున్నట్లు తెలిపారు. ఒక టిఎంసి వాటర్ అంటే హైదరాబాద్‌లో ఉన్న హుస్సేన్‌సాగర్ నీళ్ళతో సమానమని కెసిఆర్ ఉంటే ఏదో రకంగా నీళ్ల తెచ్చేవారని తెలంగాణ ప్రజలు అనుకుంటున్నట్లు కెటిఆర్ వివరించారు. కెసిఆర్ ఉంటే కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను వీలైనంత తొందరగా రిపేరు చేసి రైతులకు నీళ్ల ఇచ్చేవారని తెలిపారు. రాజకీయాలు పక్కన పెట్టి రైతులు చనిపోకముందే దమ్ముంటే నీళ్ల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కెటిఆర్ డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు కూడ రైతులకు రైతుబందు డబ్బులు రాలేదని కెసిఆర్ ఉన్న సమయంలో టింగ్ టింగ్‌మని రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల ముందే మోసమోతే గోసపడుతామని కెసిఆర్ చెప్పారని గుర్తు చేశారు. త్వరలో జరిగే పార్లమంట్ ఎన్నికల్లో వినోద్ కుమార్‌ను మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ నెల 12న కరీంనగర్‌లో నిర్వహిస్తున్న కథనబేరి సభను విజయవంతం చేయాలని కెటిఆర్ కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా అద్యక్షుడు తోట ఆగయ్య, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అన్యాయం జరుగకుండా చూడండి

మొదటి పేజి తురువాయి..

శనివారం కరీంనగర్ కల్టెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కరీంనగర్–జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులపై ఆ శాఖ అధికారులు, ఆర్డీవో కే.మహేశ్వర్‌తో వారు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ రోడ్డు పనులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఏ ఏ గ్రామాల నుంచి రోడ్డు పనులు సాగుతాయి. భూ సేకరణ ఎలా సాగుతున్నది.. పరిహార అంశం ఎక్కడ వరకు వచ్చింది.. వంతెనల నిర్మాణం, తదితర విషయాలను వారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. కరీంనగర్–జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు నిర్మాణంలో భాగంగా 13 గ్రామాల్లో భూమిని సేకరిస్తున్నామని తెలిపారు. ఆయా గ్రామాల్లో భూసేకరణ దాదాపు పూర్తి కావస్తున్నదని చెప్పారు. నిర్వాసితులకు పరిహారం అందించేందుకు అధికారులు భూసర్వే పనులు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. నిర్వాసితులు కోల్పోతున్న వ్యవసాయ భూములు, ఇండ్లు బావులు, చెట్లు, పైపులైన్లు, షెడ్లు అన్నింటి వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఏ ఒక్క వివరాలు మిస్ కాకుండా క్రాస్ చెక్ చేసుకోవాలని సూచించారు. నిర్వాసితులకు అన్యాయం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. వారు రోడ్డు నిర్మాణం కోసం భూములను త్యాగం చేస్తున్నారని, మానవతా దృక్పథంతో న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. పరిహారం త్వరగా అందించేందుకు వేగవంతంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిహారం అందించే ప్రక్రియ మే నెలలో పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది కొరత ఉంటే వేరే చోట నుంచి తెప్పించుకొని పనులు స్పీడప్ చేయాలని పేర్కొన్నారు. కరీంనగర్–జగిత్యాల నేషనల్ హైవే రోడ్డు పనులు సాధ్యమైనంత త్వరగా ప్రారంభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఎక్కడ ఏ ఇబ్బంది లేకుండా పనులు పూర్తయ్యేలా చూడాలని పేర్కొన్నారు. కరీంనగర్–వరంగల్ నేషనల్ హైవే రోడ్డు పనుల పురోగతిపై కలెక్టర్ సమీక్ష జరిపారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హైవే రోడ్డు నిర్మాణంపై పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. చొప్పదండి నియోజకవర్గానికి సంబంధించిన పలు అభివృద్ధి పనుల విషయంపై ఎమ్మెల్యే కలెక్టర్‌తో చర్చించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హై వే రోడ్స్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్ మాధవి, మేనేజర్ నవకాంత్, ఆర్డీవో కే.మహేశ్వర్, భూసేకరణ విభాగం సూపరిండెంట్ శ్రీవాణి, అధికారులు పాల్గొన్నారు.

# పట్టపగలే ఇంట్లో దొంగతనం

-కిటికి నుంచి ఇంట్లోకి చొరబడ్డ దొంగలు

-రూ.50 వేలు, బంగారు అభరణాలు ఎత్తుకెళ్లిన దొంగలు

-పోలీసుల అదుపులో అనుమానితులు

కోనరావుపేట,ప్రభాతవార్త:

తాళం వేసి ఉన్న ఇంట్లోకి పట్టపగలే గుర్తు తెలియని వ్యక్తులు చొరబడ్డారు. ఇంటి కిటికి ద్వారా లోపలికి ప్రవేశించిన దొంగలు బీరువా తెరిచి, అందులో ఉన్న నగదుతో పాటు బంగారు అభరణాలు ఎత్తుకెళ్లిన ఘటన కోనరావుపేట పోలీస్‌స్టేషన్‌కు కూత వేట దూరంలో చోటుచేసుకుంది. బాధితులు,పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన సామ నరసింహారెడ్డి ఇంట్లో చొరబడ దొంగలు రూ.50 వేల నగదుతోపాటు బంగారు అభరణాలు ఎత్తుకెళ్లారు. నరసింహారెడ్డి ఇంటికి తాళం వేసి కూరగాయలు విక్రయించేందుకు నిమ్మపల్లికి వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటికి ఉండే కిటికి లోపలి నుంచి వెళ్లి, బీరువాలోని, ఇంట్లో ఉన్న వస్తువులను చిందరవందర చేసి, సొమ్ము,సొత్తును ఎతుకెళ్లారు. ఇంటికి తిరిగి వచ్చిన నరసింహారెడ్డి చిందర వందరగా పడి ఉన్న వస్తువులను చూసి, దొంగతనం జరిగిందనీ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న ఎస్సై అంజనేయులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా దొంగతనంతో సంబంధం ఉందనే అనుమానంతో గ్రామానికి చెందిన కొందరిని అదుపులోకి తీసుకోని విచారిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే మండలంలో పలు దొంగతనాలు జరగడం, పోలీసులకు సవాలుగా మారింది. దొంగతనం జరుగకముందు ఆ ప్రాంతంలో అనుమానంగా సంచరిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకు న్నట్లు సమాచారం. అయితే అనుమానితులకు ఈ దొంగతనంతో కాకుండా, మండలంలో జరిగిన దొంగతనాలతో సంబంధం ఉంద అనే కోణంలో పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు.



## నేరాలు-దారుణాలు

# సాంబ శివుని ఆలయాన్ని దర్శించుకున్న ప్రభుత్వ విప్



ధర్మపురి,ప్రభాతవార్త :

ధర్మపురి మండలం,నేరెళ్ల గ్రామంలోని శ్రీ సాంబ శివుని దేవాలయాన్ని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శనివారం కాంగ్రెస్ నాయకులతో కలసి దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో అర్చకులు లక్ష్మణ్‌కుమార్ పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దేవస్థానం పాలక కమిటీ సభ్యులు ఆయనను సన్మానించి స్వామి ప్రసాదాన్ని అందించారు.చివరగా దేవాలయం ఆవరణలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్,జాజాల రమేష్,సత్యం,బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు



గోదావరిఖని, ప్రభాతవార్త.

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సింగరేణి ఆర్జీ 2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో జీఎం కార్యాలయంలో మహిళా ఉద్యోగులకు పలు రకాల ఆటల పోటీలను శనివారం నిర్వహించారు. కార్యక్రమానికి ఏరియా జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ హాజరై ఆట పోటీలను ప్రారంభించారు. ఈ ఆటల పోటీలు ఆధ్యాంతం ఆసక్తికరంగా సాగాయి. ఉద్యోగ మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఆర్థికాభివృద్ధిలో పురుషులకు సమానంగా అన్ని రంగాలలో మహిళా సాధికారత సాధిస్తూ ముందుకు వెళ్తున్నారని జీఎం ఎల్‌వి.సూర్యనారాయణ అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 14న గురువారం కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించే వేడుకల సందర్భంగా ముఖ్య అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందని డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు రాజరత్నయ్య, ఎల్.ప్రకాష్, అన్నారావు, ఏరియా ఇంజనీర్ నర్సింహా రావు, డిజీఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజీఎం సివిల్ ధనుంజయ, డిజీఎం ఐఈ మురళీకృష్ణ, డిజీఎం ఫైనాన్స్ వెంకట రామచంద్ర, సర్వే అధికారి బూక్య దేశాయి, పర్సనల్ మెనేజర్ ఎస్.అనిల్ కుమార్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, శ్యాంసన్, మహేందర్, జీఎం ఆఫీస్ మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

# బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను తనకు కేటాయించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను తనకు కేటాయించాలని చెన్నూరు బిజెపి ప్రభారి క్యాతం వెంకట రమణ కోరారు. ఈ మేరకు ఢిల్లీలోని బిజెపి కేంద్ర కార్యాలయంలో బిజెపి జాతీయయ సంఘటన మంత్రి బిఎల్.సంతోష్‌ను చెన్నూరు బిజెపి ప్రభారి క్యాతం వెంకట రమణ కలిశారు. బిజెపి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్‌ను తనకు కేటాయించాలని కోరుతూ తన బయోడేటాను మరోసారి సమర్పించారు. సామాజిక దృక్కోణంలో ప్రజలతో మమేకమయ్యే కార్యకర్తగా తనను భావించి తనకు టికెట్ కేటాయించినట్లయితే తప్పకుండా బిజెపి ఖాతాలో పెద్దపల్లి పార్లమెంట్ స్థానం చేరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించి, పరిశీలిస్తామని హామీ ఇచ్చారని చెన్నూరు బిజెపి అసెంబ్లీ ప్రభాకరి క్యాతం వెంకట రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



# గృహ జ్యోతి పథకాన్ని ప్రారంభించిన ఫ్యాక్స్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం నర్సింహుల పల్లె గ్రామంలో గృహ జ్యోతి పథకాన్ని నేరెళ్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ బొంగరం శ్రీనివాస్ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షుడు కావటి మల్లేశం, బొంగరం జనార్ధన్ రెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి గ్యారెంటీని అమలు చేస్తుందని అన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరికీ మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైన్మన్ రమేష్, పర్శ రాములు, గ్రామ శాఖ రెడ్డమల్ల నర్సయ్య, పాతూరి నర్సింహ రెడ్డి, ద్యాగ ఎల్లయ్య, బొంగరం లక్ష్మారెడ్డి, ఇట్టిరెడ్డి రాజిరెడ్డి, ద్యాగ పర్శ రాములు, బావండ్లపల్లి తిరుపతి, రెడ్డి మల్ల చంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనతా ప్రజా తంత్ర విప్లవం సాధించిన రోజే రవన్నకు ఘన నివాళి



గోదావరిఖని, ప్రభాతవార్త.

గోదావరి లోయ ప్రతి ఘటన యోధుడు రవన్న ఆశయం అయిన జనతా ప్రజా తంత్ర విప్లవం సాధించిన రోజే ఆయనకు ఘనమైన నివాళి అని సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. శనివారం సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శి రాయల సుభాష్ చంద్రబోస్ (రవి) 8వ వర్ధంతి సభను గోదావరిఖనిలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, గుమ్మడి వెంకన్న, మార్త రాములు, గొల్లపల్లి చంద్రయ్య, కలువల రాయమల్లు, బత్తుల రాజన్న, శివలాల్, రాసపల్లి కొమురయ్య, అంబాల కిష్టయ్య, రాసపల్లి రాజేష్ తదితరులున్నారు.

# గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి గౌడ అన్నలు భారీగా తరలి రావాలి



**- గౌడ ఐక్య వేదిక కో ఆర్డినేటర్ జగన్ గౌడ్**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ కార్యాలయంలో గౌడ కులస్తుల ఆత్మీయ సమ్మేళన కరపత్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గౌడ ఐక్య వేదిక కో ఆర్డినేటర్ గుగ్గిళ్ల జగన్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి గీత కార్మికుల జిల్లా గౌడ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10వ తేదీన కరీంనగర్‌లో జరిగే గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి మండల గౌడ కులస్తులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరవుతారని పేర్కొన్నారు. మండలంలోని గౌడ సంఘం, అనుబంధ సంఘాల నాయకులు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని పెద్ద ఎత్తున కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కల్లు గీత వృత్తిదారుల సంఘంఅధ్యక్షుడు గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, నేరెళ్ల నర్సింగం గౌడ్, కందుకూరి రామ గౌడ్, కొత్త రవీందర్ గౌడ్, పొన్నం లక్ష్మణ్ గౌడ్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, సుద్దాల కర్ణాకర్ గౌడ్, సత్తయ్య గౌడ్, నాంపల్లి గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, బండి యోగి గౌడ్, కందుకూరి దేవదాస్ గౌడ్ తదితరులున్నారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆత్మీయ సభను విజయవంతం చేయండి

చందుర్తి, ప్రభాతవార్త.

ఈ నెల 10వ తేదీన ఆదివారం రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వి కన్వెన్షన్ హాల్ నందు ఘన సన్మానం ఏర్పాటు చేసినట్లు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం కార్య నిర్వాహక రాష్ట్ర అధ్యక్షులు సంపునూరి మల్లేశం గౌడ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు సన్మాన కార్యక్రమం ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున గీత కార్మికులు, గౌడ సంఘం నాయకులు తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.

# ఉపాధి హామీ పని దినాలను పెంచి పార్లమెంట్ ఎన్నికలకు రావాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు**

**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.**

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ క్లబ్‌లో సిపిఐ మండల ముఖ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంకింద జిల్లాలో లక్ష పది వేల మంది పని చేస్తున్నారని అన్నారు. గత మూడు నెలల నుంచి చెల్లించాల్సిన బకాయిలను ఉపాధి కూలీలకు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడం కోసం కంకణం కట్టుకుందని ఆరోపించారు. లక్ష 18వేల కోట్ల బడ్జెట్‌ను తగ్గించి కేవలం 87వేల కోట్లకు కుదించడాన్ని సిపిఐ పక్షాన తీవ్రంగా ఖండించారు. ఉపాధి హామీ పని దినాలను పెంచి పార్లమెంట్ ఎన్నికలకు రావాలని పేర్కొన్నారు. మోదీ, బిజెపి గద్దె దించి లౌకిక ప్రజా తంత్ర వామపక్ష వాదులను పార్లమెంట్‌లో ఎన్నుకున్నప్పుడు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకున్న వాళ్లమవుతామని అన్నారు. గ్రామాలలో ఉపాధి పనుల వద్ద ఎండ తీవ్ర నేపథ్యంలో టెంట్లు, తాగునీరు, ప్రథమ చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేసి గడ్డ పార, తట్టా ప్రభుత్వమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. కట్కూరు వద్ద నిర్మించిన చెక్ డ్యామ్‌లో అవినీతి మూలంగా తెగిపోయిన చెక్ డ్యాంకు కారకుడైన కాంట్రాక్టర్ లైసెన్స్ రద్దు చేసి నిర్మాణానికి అయినఖర్చు కాంట్రాక్టర్ ద్వారా చెల్లించాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. చీర్లవంచ, చింతల తాన గ్రామాలలో నిర్వాసితులకు రావాల్సిన పరిహారాన్ని వెంటనే ప్రభుత్వం చెల్లించాలని అన్నారు. నిర్వాసితులకు ఇల్లు నిర్మించుకోవడానికి ఒక్కొక్కటి ఇంటికి 6లక్షల రూపాయలను ప్రభుత్వం ఇవ్వాలని తెలిపారు. ఎండలు తీవ్రమవుతున్న ప్రభుత్వం గ్రామాలలో నీటి ఎద్దడిని లేకుండా చూడాలని అన్నారు. వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సంక్షోభంను, కార్మికులను కాపాడుకునే విధంగా



ప్రభుత్వం వెంటనే నిధులు కేటాయించి ఆదుకోవాలని అన్నారు.

సిపిఐ మండల కార్యదర్శి సోమ నాగరాజు ప్రజా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఉన్న నేపథ్యంలో ఉద్యమ నిర్మాణానికి మండల స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. సిపిఐ మండల కార్యదర్శిగా రాళ్లపేట గ్రామానికి చెందిన సోమ నాగరాజు, మండల సహాయ కార్యదర్శిగా బొప్పపల్లి శంకర్, కోశాధికారిగా రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. భవిష్యత్ పోరాటాన్ని మండల కార్యదర్శిగా ఎన్నికైన సోమ నాగరాజు నాయకత్వంలో జరుగుతాయని సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు తెలిపారు.

# బిల్లులు చెల్లించడం లేదంటూ ఎంపిడిఓ కార్యాలయం ఎదుట మాజీ సర్పంచ్ బైఠాయింపు



**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సముద్రాల రమేష్ ఆయన సతీమణి, సింగల్ విండో డైరెక్టర్ సముద్రాల వాణిలు శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఖమ్మంపల్లి గ్రామంలో సర్పంచ్ పదవీ కాలంలో చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 20లక్షల రూపాయల విలువజేసే అభివృద్ధి పనులను తాను సర్పంచ్‌గా చేపట్టానని, వీటికి సంబంధించి అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే, అధికారులు తన బిల్లులు చెల్లించకుండా నిలిపివేస్తే తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అంతేగాకుండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో తనకు సంబంధించి విలువైన వస్తువులు ఉండగా వాటిని ఇవ్వాలని కోరగా, ప్రత్యేకాధికారి, ఎంపిడిఓ, ఎంపిఓలు అడ్డు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తాను చేపట్టిన అభివృద్ధి పనులకు సంబంధించిన సుమారు 20లక్షల రూపాయల విలువజేసే బిల్లులను వెంటనే విడుదల చేయాలని, లేకపోతే ఆందోళన చేపడుతానని హెచ్చరించారు.

# షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ సభ్యునిగా వడ్డేపల్లి రాంచందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**

షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ సభ్యునిగా వడ్డేపల్లి రాంచందర్ నియమితులయ్యారు. ఈ మేరకు భారత ప్రభుత్వం షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ సభ్యునిగా రామగుండం నియోజక వర్గంకు చెందిన బిజెపి నాయకుడు వడ్డేపల్లి రాంచందర్‌ను నియమిస్తూ ప్రభుత్వ అదనపు కార్యదర్శి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. షెడ్యూల్ కులాల జాతీయ కమిషన్ సభ్యునిగా నియమితుడైన రాంచందర్ న్యూఢిల్లీలో గల ఎన్‌సిఎస్‌సి ఐదవ అంతస్తు లోక్ నాయక్ భవన్‌లో బాధ్యతలు స్వీకరించాలని ప్రభుత్వ కార్యదర్శి శనివారం ఆ ప్రకటనలో పేర్కొన్నారు. క్రమశిక్షణతో బిజెపి పార్టీలో కొనసాగడం వల్ల తనకు బిజెపి పార్టీ తగిన గుర్తింపును ఇస్తూ షెడ్యూల్ కులాల జాతీయ దం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

# రోడ్డుపై మురికి నీరు

**- పట్టించుకోని అధికారులు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రజలు**



**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో ముస్తాబాద్ మండలంలో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించిన ప్రభుత్వం గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచనలు చేసిన, అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గూడెం గ్రామంలో మురికి కాల్వలో నీరు రోడ్డు మీదకు చేరడం, ఆ ప్రాంత కాలనీవాసులు, రోడ్డు వెంబటి ప్రయాణించే వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదురుకావడమే ఇందుకు నిదర్శనం. మురుగు నీరు రోడ్డుపై ప్రవహించడంతో దోమలు వ్యాపించి, డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాలు విజృంభించే అవకాశాలు ఉన్నాయి. బస్సులు, ఇతర వాహనాలు వెళ్తున్నప్పుడు వేగానికి రోడ్డుపై ఉన్న మురుగు నీరు షాప్‌పై పడుతుందని గూడెం గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని రోజుల నుంచి సమస్య నెలకొన్నప్పటికీ అధికారులు ఎవరూ అటుగా చూడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వెంటనే గ్రామ పంచాయతీ అధికారులు మురికి కాలువల మరమ్మత్తులు చేపట్టాలని కోరుతున్నారు.

# విద్యుత్ షాక్‌కు గురై వ్యక్తి మృతి

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన చిగురు యాదయ్య (50) అనే వ్యక్తి ట్రాన్స్ ఫార్మర్ మీద ఫీజు వేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. ఈ మేరకు కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న కె.శేఖర్ రెడ్డి తెలిపారు. మృతునికి ఇద్దరు కొడుకులు, ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త**

పట్టణంలోని 22వార్డులో మహిళా దినోత్సవ వేడుకలను బీజేపీ మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు మాడవేని స్వప్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఫ్లోర్ లీడర్, కౌన్సిలర్ మాడవేని నరేష్ మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాల గురించి మహిళలు అనుసరించాల్సిన ఐక్యత గురించి మహిళలంటే అబల కాదని, ఆదిపరాశక్తన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ మల్లిపల్లి మాధురి, మహిళా మోర్చా నాయకులు గాలి లత, గడ్డం సంధ్య, మచ్చ లక్ష్మీ సుమ, మానస, రమ, సుజాత, లక్ష్మీ, లావణ్య, శారద, గాలి విజయ, మహిళా సంఘ అధ్యక్షురాళ్లు సంఘాలు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

# మెగా జాబ్ మేళాలో గాయత్రి విద్యార్థినీలు



**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

పెద్దపల్లి నందన గార్డెన్‌లో డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్ గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాల విద్యార్థినీలు ఉద్యోగాలు సాధించారు. హైదరాబాద్‌లోని మల్టీనేషనల్ కంపెనీ అయిన మెడ్ ప్లస్ ఫార్మసీ ఆఫీషియల్ హెల్త్ సొల్యూషన్స్లో ఐదుగురు విద్యార్థినీలు మద్దెల పరిమళ బిటి బిసి ఫైనల్ ఇయర్, కనుగుల కావ్య బిజెడ్‌సి ఫైనల్ ఇయర్, పూదరి రమ్య బిటి బిసి ఫైనల్ ఇయర్, నర్ర ప్రత్యూష బిటిబిసి ఫైనల్ ఇయర్, కనుకుట్ల శ్రావణి ఉద్యోగం బిటిబిసి ఫైనల్ ఇయర్ ఉద్యోగం సాధించడం జరిగింది. కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ జె.రవీందర్, లెక్చరర్స్ ఉద్యోగాలు సాధించిన వారిని అభినందించారు.

# ప్రభుత్వ సలహాదారున్ని మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**



రాష్ట్ర ప్రభుత్వ సలహాదారునిగా నియమితులైన మొదటి సారి పెద్దపల్లి జిల్లాకు వచ్చిన హర్కార వేణుగోపాల రావును స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో టిపిసిసి ప్రచార కార్యదర్శి భూషనవేని రమేష్ గౌడ్, మండల సత్యనారాయణ రెడ్డి, పలువురు కాంగ్రెస్ నాయకులు మర్యాద పూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి, పూలబొకే అందజేసి సత్కరించి అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో హర్కార వేణుగోపాల రావు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని భూషణవేణి రమేష్ గౌడ్ ఆకాంక్షించారు.

# నేల నేస్తం అవార్డుల కోంస రైతుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.**

ప్రపంచ ధరణి దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 24న సేంద్రియ వ్యవసాయ విధానంలో కృషి చేస్తున్న రైతులకు రాష్ట్ర స్థాయిలో నేల నేస్తం అవార్డు 24 పేరుతో అందించనున్నట్లు ధర్మపీఠం మానవ వికాస కేంద్రం సంస్థ వ్యవస్థాపకులు కూచన మల్లయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుంచి ఒకరికి జిల్లా స్థాయిలో నేల నేస్తం 2024 ప్రశంస పత్రం అందించనున్నట్లు తెలిపారు. అవార్డు కోసం రైతులు తమ వివరాలను జిల్లా వ్యవసాయాధికారితో ధ్రువీకరించి, నమోదు పత్రాన్ని మార్చి 29లోపు 7095026350కి వాట్సప్ ద్వారా పంపించాలని కోరారు.

# ఎన్నికల కోడ్‌కు ముందే డీఏ ప్రకటించాలి

స్టేట్ టీచర్స్ యూనియన్ జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రానున్న నేపథ్యంలో ఎన్నికల కోడ్ ప్రకటించక ముందే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాలసిన 4 డిఎలను వెంటనే ప్రకటించాలని స్టేట్ టీచర్స్ యూనియన్ ఎస్టీయు జగిత్యాల జిల్లా శాఖ డిమాండ్ చేసింది.శనివారం స్థానిక ఎస్టీయు భవన్‌లో జగిత్యాల జిల్లా శాఖ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.జిల్లా, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్,బైరం హరికిరణ్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కేంద్రం డిఎలు ప్రకటించి నప్పటికీ, తదనుగుణంగా రాష్ట్రప్రభుత్వం డిఎలు ఇప్పటి వరకు ప్రకటించకపోవడం అన్యాయం అన్నారు.గత ప్రభుత్వ హయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు రావాల్సిన సరెండర్ లీవ్ బిల్లు,మెడికల్ బిల్లులు,పిఆర్సీ ఏరియర్స్, జిపిఎఫ్ లోన్లు,పార్ట్ ఫైనల్‌లు, పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి ఆదుకోవల



న్నారు.కోర్టు కేసుల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపి నిలిచిపోయిన ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలు ప్రక్రియను ఈ వేసవిలోనే చేపట్టి పూర్తి చేయాలన్నారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు మేకల ప్రవీణ్,జిల్లా ఆర్థిక కార్యదర్శి బండి శ్రీనివాస్,వివిధ మండల శాఖల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు విద్యామని కృష్ణ,నవీల, మురళి, నరేష్,విష్ణు,దశరథ్‌రెడ్డి,అశోక్,రాజేష్,నంద్య,సత్యనారాయణ,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త

## కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి

**కాంగ్రెస్‌లో చేరిన లచ్చా నాయక్ తండా వాసులు**

**కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం**

**పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**



సారంగాపూర్,ప్రభాతవార్త :

కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో శనివారం సారంగాపూర్ మండలం లచ్చ నాయక్ తండాకు చెందిన వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లచ్చా నాయక్ తాండా వాసులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.కార్యకర్తలు,నాయకులు సమిష్టిగా పనిచేయాలని ఆయన సూచించారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బుక్యా సరళ, తిరుపతి, ఇబ్రహీం, ప్రసాద్,నర్సింహారెడ్డి,రాజం మహేష్,హరీష్,రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# హృది హృదిలో పంచాక్షరి జపం భక్తజన ప్రియ పాహిమాం పాహిమాం

దుబ్బ రాజన్న భక్తజన సంద్రం రాజన్న అన్న పూజ

సారంగాపూర్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో ముక్కంటి దర్శనానికి భక్తులు కదలిరాగా దుబ్బరాజన్న క్షేత్రం పులకరించింది. దుబ్బరాజ నక్షత్రం శివనామస్మరణతో మారుమోగింది.దుబ్బరాజన్న ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి జాగరణ చేసిన భక్తులు మదిలో ఓం నమ:శివాయ అంటూ శనివారం ఉదయం స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు గండదీపం,బంగారం మొక్కులు కోనేరు స్నా నాలు, తదితర పూజలతో దుబ్బరాజన్న క్షేత్రం, భక్తుల సందడితో ఓం నమ : శివాయ అంటూ భక్తులు దుబ్బరాజన్నను దర్శించుకున్నారు. రాజన్నకు అన్న పూజ దుబ్బరాజన్న ఆలయంలో స్వామివారికి అన్నపూజ కార్యక్రమాన్ని శనివారం మధ్యాహ్నం నిర్వహించారు.స్వామివారిని అందం గా పూలమాలతో ,నైవేద్యం అన్నంతో అలంకరించారు. భక్తులు అన్న పూజలో ఉన్న



రాజన్నను దర్శించుకొని ముగ్దులైనారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణ అధికారి వద్దూరి అనూష,వ్యవస్థాపక ధర్మకర్త పోరండ్ల శంకరయ్య,తహశీల్దార్ రమేష్,ఎస్సై తిరుపతి,మాజీ సర్పంచులు ఆకుల జమున, రాజిరెడ్డి, బొద్దువల్లి రాజన్న, రమేష్, ఆలయ అదికారులు రవి,రజినీకాంత్‌శివ,ఆలయ ధర్మకర్తలు రామచంద్రరెడ్డి,రంగు శంకర్ కిష్టయ్య, రవి,శేఖర్, గంగమ్మ, గంగయ్య, పోచయ్య, శ్రీనివాస్,ముతాలపూరం శంకర్ పాల్గొన్నారు.

## లొత్తునూర్‌లో ఘనంగా రథోత్సవ వేడుకలు



గొల్లపల్లి,ప్రభాతవార్త :

మండలంలోని లొత్తునూర్ గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం రోజున శ్రీరాజరాజేశ్వర స్వామి రథోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ రథాన్ని గ్రామ యువకులు,పెద్దలు దీక్ష స్వాములు రథాన్ని లాగుతూ మేళతాళాలు,డప్పు చప్పుళ్ళ మధ్య గుడి చుట్టూ లాగుతూ శివనామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా మారుమోగింది. భక్తులు కొబ్బరికాయలు కొట్టి ముడుపులు చెల్లించి నైవేద్యం సమర్పించారు.అనంతరం భక్తులకు రేగొండ కళావతి,వైకుంఠం భక్తులకు అన్నదానం చేశారు.కళ్యాణ మంటపానికి గుడికందుల పుష్పలత,రాజేష్ ఒక లక్ష ముప్పై ఒక వెయ్యి,పార్థ పిల్లల హాస్పిటల్ డా.అంకం లక్ష్మణ్.డా.అరుణ ఆరవై ఐదు వేలు పుట్టపాక పద్మ మల్లేశం ముప్పై ఐదు వేలు రూపాయలు విరాళంగా అందించారు.ఆదివారం రోజు ఎండ్ల బండ్ల పోటీలు జరుగుతాయని మొదటి బహుమతి పావు తులం బంగారం దాత గౌడ సంఘం,రెండవ బహుమతి పది గ్రాములు వెండి దాత గోనె కోటయ్య గౌడ్,మూడవ బహుమతి నాలుగు గ్రాముల వెండి దాత గుంటుకుల అపర్ణ వేణులు అందిస్తున్నారని కమిటీ సభ్యులు తెలిపారు.ఎండ్ల బండ్ల పోటీలను తిలకించడానికి వివిధ మండలాల నుండి ఆశావాహులు వస్తారని తెలిపారు.అనంతరం మైదం సదయ్య కుమారులచే అన్నదానం ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు,గ్రామస్తులు బోనాల రత్నయ్య,పుట్టపాక సత్యం,రేగొండ సత్యనారాయణ,పొన్నం స్వామి,చిరుత తిరుపతి,నర్సింగోజు లక్ష్మీకాంతం,శ్రీనివాస్,కొండయ్య,రాజు,తిరుపతి,గ్రామ ప్రజలు దీక్ష స్వాములు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల అర్బన్ మండలం ధరూర్ గ్రామానికి చెందిన అంతడుపుల నవీన్ రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరు అయిన చెక్కు 2 లక్షలను వారి తండ్రి ప్రసాద్,కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ సందర్భంగా ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని పార్టీ కాపాడుకుంటుందని,రాష్ట్రం లోనే 60 లక్షల కార్యకర్తలతో సభ్యత్వంలో అతిపెద్ద పార్టీ బిఆర్ఎస్ పార్టీ అన్నారు.ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గంలో 53 వేల మందికి ప్రమాదభీమా కల్పించిన ఘనత బిఆర్ఎస్ పార్టీది మంచి యువ నాయకులు మరణం చాలా బాధకరం అని ప్రతి ఒక్క యువకులు,బైక్ నడిపే సందర్భంలో హెల్మెట్ ధరించాలని కోరారు.కార్యకర్తలకు వారి కుటుంబ సభ్యులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు.తెలంగాణ ఉద్యమ నాయకులు కెసిఆర్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్, రూరల్ ఎంపిపి మహేష్,మాజీ ఎఎంసి ఛైర్మన్ దామోదర్‌రావు, సీనియర్ నాయకులు కాసీం,వెంకటి,కో ఆప్షన్ కుతుబోద్దీన్,మాజీ సర్పంచ్ మహేశ్వర రావు,నాయకులు శ్రీనివాస్,రాజు, భూమన్న,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ పార్టీ

**బిఆర్ఎస్ పార్టీ ప్రమాద భీమా చెక్కును కార్యకర్తలకు అందించిన ఎమ్మెల్యే**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త పుదరి శంకరయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు పార్టీ సభ్యత్వ ప్రమాద భీమా ద్వారా మంజూరు అయిన చెక్కు 2 లక్షలను వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేసిన ఎమ్మెల్యే సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాడెం రత్నమాల శంకర్,నాయకులు నీరటి గంగారెడ్డి,బి.గంగారెడ్డి,గిద్దె శంకర్,ఆరే తిరుపతి,అభి,శ్రీకాంత్,అనిల్,తదితరులు పాల్గొన్నారు.

# అంబారిపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద బోర్‌వెల్

ఎండపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామ రైతుల కోరిక మేరకు వరిధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద అంబారిపేట–కొండాపూర్ ఎంపిటిసి సభ్యురాలు జాడి సుజాతరాజేశం మండల పరిషత్ ఎంపిటిసి నిధుల నుండి శనివారం బోర్‌వెల్ వేయించారు.ఈ సందర్భంగా గ్రామ రైతులంతా వరిదాన్యం



కొనుగోలు కేంద్రం వద్ద తమ దాహార్తిని తీర్చేందుకు బోర్‌వెల్ వేయించిన ఎంపిటిసి సభ్యురాలు జాడి సుజాత రాజేశంకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,నాయకులు సింగతి వెంకటస్వామి,దర్శనాల లక్ష్మణ్,మన్నే జితేందర్,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పంచముఖ లింగేశ్వరస్వామి రథోత్సవం



రాయికల్, ప్రభాతవార్త

మండలంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీపంచముఖ లింగేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. రథంలో శివ పార్వతుల ఉత్సవాలను ఉంచి గుడి చుట్టూ ప్రదిక్షణలు చేశారు. అనంతరం భక్తులకు కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో సుమారు 5వేల మంది భక్తులు పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడికోట ఆలయ అధ్యక్షుడు సాధశివారెడ్డి, రాయికల్ ఫాక్స్ చైర్మెన్ ఏనుగు మల్లారెడ్డి, నాయకులు, వార్డు కౌన్సిలర్లు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## చిన్నారి బాలల భవిష్యత్తుకి కాంగ్రెస్ పార్టీ అండ



కోరుట్ల , ప్రభాతవార్త

ఇటీవల అప్పుల బాధ భరించలేక మనస్తాపంతో ఇల్లెందుల గంగాధర్ సతీమణి ఇల్లెందుల లత ఆత్మహత్యకు పాల్పడింది. ఈ సందర్భంగా సేవాదళ్ ఇంచార్జీ కాంగ్రెస్ కోరుట్ల నియోజకవర్గం బెజ్జారపు భూమాచారి లత కుటుంబానికి నిత్యావసర సరుకులతో పాటూ ఆర్థికసాయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పట్టణంలో అర్బన్‌కాలనీ చెందిన ఇల్లెందుల లత కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకుంటామని తగిన పరిహారం ఇప్పిస్తామని వారి కుటుంబానికి హామి ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ తెలంగాణ రాష్ట్ర నాయకులు తాడూరి రంగయ్య, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పోలాస శేఖర్, అడ్వకేట్ వెగ్యారపు అనీల్‌కుమార్, తుమ్మనపల్లి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి.. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ



వీణవంక, ప్రభాత వార్త:

పార్లమెంట్ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలని హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ తెలిపారు. శనివారం గతంలో జరిగిన సంఘటనల ఆధారంగా గుర్తించిన పలు సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి గ్రామాలలో లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ నందు సిఐఎస్ఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు, స్పెషల్ యాక్షన్ టీం పోలీసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా సిఐఎస్ఎఫ్ సేవలు వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట టౌన్ సిఐ రవీందర్, వీణవంక ఎస్ఐ తిరుపతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



కొడిమ్యాల,ప్రభాతవార్త :

కొడిమ్యాల మండలం చెప్యాల గ్రామంలో మహాశివరాత్రి పురస్కరించుకొని మాసటి రోజు శనివారం రోజున శివాలయంలో శ్రీశ్రీ శ్రీకాంత్ శర్మ వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శివపార్వతుల కళ్యాణం మహోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. కళ్యాణంకు ముందు గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుండి దేవత మూర్తులను పల్లికిలో చిన్నారుల శివుని వేషదారణతో వేద వాయిద్యాలతో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా తీసుకువచ్చారు.తదనంతరం శివ పార్వతి కళ్యాణ మహోత్సవం జరిగింది.కళ్యాణం అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో శివాలయం నిర్వహణ కమిటీ సభ్యులు గ్రామప్రజలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ ప్రజాహిత పాదయాత్రను విజయవంతం చేయండి

కొడిమ్యాల,ప్రభాతవార్త :



బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ రెండో విడుత ప్రజాహిత పాదయాత్రలో భాగంగా ఆదివారం కొడిమ్యాల మండలంలో నాచుపల్లి కొడిమ్యాలలోని స్థానిక అంగడి బజార్లో ప్రజలను కార్యకర్తల ఉద్దేశించి ప్రసంగిస్తారు.అనంతరం చెప్యాల నల్లగొండ గ్రామాలలో మీదుగా పాదయాత్రను నాయకులు కార్యకర్తలు ప్రజలు విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షులు,రేకులపల్లి రవీంధర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## యువత చదువుతో పాటు సామాజిక సేవలో ముందుండాలి

**నలంద ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సేవలు అభినందనీయం**

**జగిత్యాల స్థానిక ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ**




జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నలంద డిగ్రీ,పిజి కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తమ సామాజిక సేవకు కృషి చేశారు.జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో మూడవ రోజు మహాశివరాత్రి వేడుకలో భాగంగా ఉదయం 5 గంటల నుండి స్థానిక పెంబట్ల-కోనాపూర్ గ్రామంలోని శ్రీ దుబ్బరాజరాజేశ్వరస్వామి ఆలయంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవను అందించారు.ఈ సందర్భంగా దర్శనానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వాలంటీర్లను కలిసి వారు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.అంతే కాకుండా కళాశాల ప్రిన్సిపల్ శ్రీపాద నరేష్ యువతను చదువుతో పాటు సామాజిక సేవకు ప్రోత్సహిస్తూ,పలు కార్యక్రమాలలో ఎక్కడ చూసిన నలంద వాలంటీర్లు ముందుంటారని అన్నారు.ఈ క్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వడ్లకొండ జగదీశ్వర్‌ను,వాలంటీర్లను అభినందించారు.

# మెట్‌పల్లి వార్త

## డాక్టరేట్ అవార్డు గ్రహీత పేట భాస్కర్‌కు సన్మానం



కోరుట్ల, ప్రభాతవార్త

ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన తెలంగాణ సామాజిక ఉద్యమనేత పేట భాస్కర్‌ను అభినందిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే భాస్కర్ బడుగు, బలహీన నిరుపేదల పక్షాన ఉద్యమిస్తూ అంచెలంచెలుగా ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్, కార్యదర్శి మ్యాకల నర్సయ్య, మహిళా అధ్యక్షుడు మచ్చ కవిత, సీపీఐ నాయకులు చెన్న విశ్వనాథం, మహ్మద్‌షేక్, ఎంబేరి సత్యనారాయణ, శంబోజి మధు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



కోరుట్ల (కోరుట్ల రూరల్), ప్రభాతవార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం రాత్రి మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో శివాలయంలో సీనియర్ కాంగ్రెస్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర ం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. ఆయన వెంట నాయకులు లింబాద్రి పాల్గొన్నారు.

## శివాలయాల్లో ఆది శ్రీను ప్రత్యేక పూజలు

మేడిపల్లి, ప్రభాతవార్త

మండలంలోని శివాలయాల్లో వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. మేడిపల్లిలోకి రాజరాజేశ్వరస్వామిలోని సంగమేశ్వరస్వామి, తొంబ్రరావుపేట్, కట్లకుంట్ల, పోరుమల్ల గ్రామాల్లో శివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదానం, జాతర కార్యక్రమాల్లో పాల్గొని పూజలు నిర్వహించుకున్నారు. తొంబ్రరావుపేట్ గ్రామంలోని శివాలయంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, నాయకులు మీసాల భీమన్న, సత్తిరెడ్డిలు పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఏనుగు రమేష్‌రెడ్డి, సాయిని గంగారెడ్డి, నర్సారెడ్డి, దామోదర్, కంటె పోచయ్య, వేముల లింబాద్రి, ముస్కెం క్రిష్ణ, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

# గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే విజయ రమణ రావు

- పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు



**ఓదెల, ప్రభాత వార్త:**

గ్రామాలను అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే విజయ రమణ రావు తెలిపారు. ఓదెల మండలంలో వివిధ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు శంఖుస్థాపనలు చేశారు. ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటి హాల్ కు (సిడిపి) రూ. 10 లక్షల రూపాయలతో, అలాగే అంతర్గత సిసి రోడ్డు నిర్మాణానికి రూ. 5 లక్షల రూపాయల నిధులతో, పోచమ్మ ఆలయం వద్ద నూతన బోర్‌వెల్ మోటార్ రూ. 2.11 లక్షల రూపాయల నిధులతో, నూతన రెడ్డి కమ్యూనిటి హాల్ నిర్మాణం కోసం (సిడిపి) రూ. 10 లక్షల రూపాయల నిధులతో, అదే విధంగా హరిపురం గ్రామంలో నూతన అంతర్గత సిసి రోడ్డు (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) రూ. 5 లక్షల రూపాయల నిధులతో, కొలనూర్ గ్రామంలో నూతన అంతర్గత సిసి రోడ్డు (ఎంజిఎన్ఆం ఈజిఎస్) రూ. 10లక్షల రూపాయల నిధులతో, రూపునారాయణ పేట గ్రామంలో నూతన యాదవ సంఘం కమ్యూనిటి హాల్ (ఎస్‌డిఎఫ్) రూ. 10 లక్షల రూపాయల నిధులతో, కనగర్తి గ్రామంలో నూతన అంతర్గత సిసి రోడ్డు నిర్మాణం కోసం (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) రూ. 10 లక్షల రూపాయల నిధులతో, ఓదెల మండల కేంద్రంలో నూతన అంతర్గత (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) రూ. 15 లక్షల రూపాయల నిధులతో నిర్మించే పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... గ్రామాల్లో ప్రజల కోసం అన్ని రకాల మౌళిక వసతులు కల్పించినప్పుడే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే నాలుగు గ్యారంటీలను అమలు చేశారని, మిగతా గ్యారంటీలు విడతల వారీగా అమలు చేస్తామని అన్నారు. ఈనెల 11 నుండి నుండి గృహలక్ష్మి పథకంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ప్రక్రియ సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నారని, నియోజకవర్గంలోని అర్హులైన నిరుపేదలను గుర్తించి ఇండ్లు మంజూరు చేస్తామని, గ్రామాలలో మౌళిక వసతుల కొరకు మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, ఎంపిడివో జి. తిరుపతి, నాయకులు చీకట్ల మొండయ్య, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, కాంట్రాక్టర్ విజేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి లు అంబాల కొమురయ్య, పిట్టల రవి కుమార్, ఎంపిటిసిలు గోపు లావణ్య నారాయణ రెడ్డి, బోడకుంట లక్ష్మి చిన్నస్వామి, రాగిడి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంకం రమేష్, పడాల రాజు, పుప్పాల శంకర్, మాజీ ఎంపిటిసిలు బోడకుంట శంకర్, చొప్పరి సారమ్మ రాజయ్య, సామఢిల్లీ శంకర్, బైరి రవి, వంగ శ్రీనివాస్, కంకణాల భాస్కర్ రెడ్డి, ఎంపివో వాజీద్, ఏఈ సమ్మిరెడ్డి, కోట సత్యనారాయణ రెడ్డి, కందుల సదాశివ్, అమ్ముల బిక్షపతి యాదవ్, బండారి శ్రీనివాస్, నీర్ల శ్రీనివాస్, రౌతు మనోజ్, క్రాంతివీర్, నోముల సాగర్ రెడ్డి, ఐలయ్య, కసిరెడ్డి మహేందర్ రెడ్డి, గుంటి సదయ్య, గుగులోతు నిమ్మ, గోపతి సదానందం, నాగపురి రవి, గడిగొప్పుల మీనుగు సంతోష్, రాపల్లి రాజయ్య, గొర్ల శ్రీనివాస్, మార్క సతీష్, దొడ్డే శంకర్, కొంద్ర లక్ష్మణ్, రేగుల సదానందం, రాచర్ల రాకేష్, గాజుల శివశంకర్, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీసెంట్ పాఠశాలలో ఘనంగా జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



మండలంలోని ఇప్పలపల్లి, పెగడపల్లిలోని క్రిసెంట్ పాఠశాల ఆధ్వర్యంలో శనివారం రెడ్డి ఫంక్షన్ హాల్‌లో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా క్రీసెంట్ పాఠశాలల చైర్మన్ శ్రీ సయ్యద్ వజహతుల్లా ఆయాజ్ హాజరై ఆయన మాట్లాడుతూ పిల్లలను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు పిల్లలతో ఉన్నటువంటి నైపుణ్యం, సాంకేతికంగా ఆలోచింపచేయడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పిల్లల ఇష్టాలకు అనూకూలంగా వారిని ప్రోత్సహించాలని కోరారు. పిల్లలు చేసిన ప్రాజెక్టులు స్వయంగా తయారు చేసి చూపర్లను ఆకట్టుకున్నాయి. వీటిలో చంద్రయాన్ 3, బ్లడ్ గ్రూప్ టెస్ట్, రోబో, మంకీ గన్, లైఫై, సేఫ్టీ అలారం, గ్లోబల్ వార్మింగ్, డయాలసిస్, వాక్యూమ్ క్లీనర్, సోలార్ పవర్, స్మార్ట్ సిటి, స్మార్ట్ గేట్, గ్రాస్ కట్టర్ ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్స్ ప్లాస్టిక్ నష్టాలు, అటోమేటిక్ పవర్ జనరేటర్ లాంటి తదితర ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో పెగడపల్లి మాజీ సర్పంచ్ ఆరెళ్ళ సుజాత రమేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సయ్యద్ నసీర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అభివృద్ధి

**కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాల అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శనివారం కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కునారం రూ. 10 లక్షలు, ఐదు లక్షలతో ప్రహరీ గోడ, జాఫర్‌ఖాన్‌పేట్ రూ.5 లక్షలు, 25 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం, మంగపేట రూ.5 లక్షలు, వెన్నంపల్లి రూ.1010 లక్షలతో గ్రామాల్లో ఎన్ఆర్ఈజీఎస్‌లో నిర్మాణం చేసిన సీసీ రోడ్లను ప్రారంభించి, నిర్మాణం చేపట్టే సీసీ రోడ్లకు, గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని గ్రామాల అభివృద్ధి కోసం తనవంతుగా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్యం కొనసాగుతుందని పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనేటి సంపత్, జెడ్‌పిటిసి వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి లంక సదయ్య, నాయకులు దొంకెన విజయ మొగిలి, ఎండి సజ్జు, మాదాసు సతీష్, మంద వెంకన్న, పనాస మల్లయ్య, మహిళలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం

**కోరుట్ల, ప్రభాతవార్త**

లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి నిర్వహిస్తున్న హంగర్ రిలీఫ్ మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 24వ రోజు స్థానిక సివిల్ ఆస ్పత్రి వద్ద ఉదయం 8గంటల ప్రాంతంలో ఉచిత అల్పాహారం పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఆడెపు మధు పీఆర్‌సీ కమల డీసీ కుమారుడు ఆడెపు ఆశ్రిత్ జన్మదినం, లయన్ మండలోజు రవీందర్-పద్మ దంపతుల పెళ్లి రోజు సందర్భంగా దాతలుగా వ్యవహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవరైనా ఒక రోజు అల్పాహారం పంపిణీ



## దేశం కోసం ధర్మం కోసం పేద ప్రజలకోసం పనిచేసే వ్యక్తి నరేంద్ర మోదీ

హామీల అమలులో కాంగ్రెస్ విఫలం

అభివృద్ధి పనులకు నిధులు ఇచ్చింది మోదీమాత్రమే

ఉద్యోగాల కోసం కొట్లాడితే పోలీసులతో గుంజుకు పోయింద్రు



**గంగాధర, ప్రభాతవార్త**

దేశం కోసం.. ధర్మం కోసం... పేదప్రజల సంక్షేమమం కోసం.. పనిచేసే వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమేనని కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ అన్నారు. ప్రజాహిత యాత్రలో బాగంగా గంగాధర మండల కేంద్రంలో హాజరై ప్రజలను ఉద్దేశంచి మాట్లాడారు. నరేంద్ర మోదీ రాముడి గుడి కట్టి తరతరతారాలలో నిలిచారని అన్నారు. మండల కేంద్రంలో వెంకటేశ్వర గుడి కట్టించడానికి తన వంతుగా 5లక్షల ఇస్తానని ఇస్తానని అన్నారు. కేంద్రం 10లక్షల ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు. ఉద్యోగాలు కావాలని అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కొట్లాడితే తనను అర్ధ రాత్రి పోలీసులతో గుంజుకు పోయిండు అని కేసిర్‌పై విరుచుకు పడ్డారు. ఆరు గ్యారెంటీల హామీలు నెరవేర్చని కాంగ్రెస్ విఫలం అయిందని అన్నారు గంగాధర మండలానికి ఉపాధి పనుల కోసం 29కోట్ల 87లక్షలు రోడ్ల పనులకు 11కోట్ల 6లక్షలు 19కోట్ల 29లక్షలు చెట్ల పెంపకం కోసం నిధులు ఇచ్చామని గుర్తు చేశారు. పేదల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టింది మోదీ అని అన్నారు. రైతులకు సాగు నీటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఓటేస్తే పాకిస్తాన్, బంగ్లాదేశ్ నుండి నిధులు తెస్తారా అని ప్రశ్నించారు. మహిళ దినోత్సవం సందర్భంగా గ్యాస్ సింలెండరు ధర 5వందలు తగ్గించిడని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఇంచార్జి బొడిగ శోభ, బిజేపి నాయకులు పెరుక శ్రవణ్, కోల అశోక్, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి వేడుకలో ప్రభుత్వ విప్



**కోనరావుపేట, ప్రభాతవార్త:**

కోనరావుపేట మండలం మామిడిపల్లి గ్రామంలోని శివాలయంలో నిర్వహించిన మహా శివరాత్రి వేడుకల్లో ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. శనివారం మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకోని ఆలయంలో ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామి వారి తీర్థప్రసదాలను అందజేసి, స్వామి ఆశీర్వచనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లోని దేవాలయాలకు మహార్ధశ సంతరించుకుందనీ, సంప్రదాయలకు, సంస్కృతికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల దహార్తికి నీటి తొట్టిలు

## వార్త కథనానికి స్పందన

- శివంగాళపల్లి అటవీ ప్రాంతంలో ఏర్పాటు
- వాటర్ ట్యాంకర్‌తో తొట్టిల్లో నీళ్లు నింపుతున్న అధికారులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** వేసవి కాలం ప్రారంభంకు ముందే వన్యప్రాణులకు దహార్తి కొరత తీవ్రంగా ఏర్పడింది. దీంతో దాహం తీర్చుకోవడానికి వన్యప్రాణులు జనావాసాల్లోకి వస్తున్నాయి. శనివారం ' దాహం దాహం' అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన అటవీశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అటవీ ప్రాంతాల్లో నీటి తొట్టిలు ఏర్పాటు చేశారు. వెంకటాపూర్ సెక్షన్ పరిధిలో గల శివంగాళపల్లి అటవీ ప్రాంతంలో ఉన్న నీటి తొట్టిల్లో వాటర్ ట్యాంక్‌ల ద్వారా నీటి నింపినట్లు అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ బాపురాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వన్యప్రాణులు దహార్తి కోసం గ్రామాల్లోకి వస్తే అధికారులకు సమాచారం అందించాలనీ, వాటికి హాని తలపెట్టే ఎలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తుల పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వన్యప్రాణులు గ్రామాల్లోకి రాకుండా చర్యలు చేపడతమన్నారు.

# ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి


- రాష్ట్ర కాంగ్రెస్ నేత తుమ్మేటి



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి తన స్థాయిని మరిచి, రాష్ట్ర పోలీస్ అధికారులపై, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. శాసనసభ్యుడు కౌశిక్‌రెడ్డి కరీంనగర్‌లో జరిగిన ఓ సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ అధికారులను, రాష్ట్ర మంత్రులను అధికారంలోకి రాగానే విడిచిపెట్టేంది లేదంటూ మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. గతంలో ఎమ్మెల్సీగా బిఆర్ఎస్ ప్రభుత్వంలో కౌశిక్‌రెడ్డి ఉన్నప్పుడు పోలీస్ ఎస్కార్ట్ వాహనాలు పెట్టుకుని, పోలీస్ అధికారులపైన దుర్భాషలాడినట్లు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య ప్రభుత్వమని, ఈ పాలనలో హుజురాబాద్ నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, ఇలాంటి వాతవరణంలో అలజడులను సృష్టించడానికి కౌశిక్‌రెడ్డి ప్రయత్నం చేస్తున్నాడని కాంగ్రెస్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి తీవ్రంగా ఆరోపంచారు. కౌశిక్‌రెడ్డి మీ గత చరిత్ర తెలుసుకో.. అనేక మంది పార్టీ నాయకులను, కార్యకర్తలను చిత్రహింసలకు గురిచేసినటువంటి ఘనత నీది.. అలాంటి వ్యక్తిత్వం గల నీవు.. ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలీస్ అధికారులపైన, మంత్రులపైన ఇష్టారాజ్యంగా మాట్లాడడం మానుకోవాలి. మరోసారి మంత్రి పొన్నం ప్రభాకర్‌పై, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులపైన నోరు జారితే కౌశిక్‌రెడ్డి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని సమ్మిరెడ్డి హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- ఆరు గ్యారంటీలు అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్
- విద్యుత్ 200 యూనిట్ల కంటే ఎక్కువ కాల్చిన పథకం అమలు
- తెల్లరేషన్ కార్డు ఉండాలి - మహిళలకు రైల్వేల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి
- రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్తా - ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వానికి ఎంత ఆర్థిక భారం పడ్డా ప్రజా సంక్షేమం కోసం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ స్పష్టం చేశారు. జగిత్యాలలో కళ్యాణలక్ష్మి, షాదిముబారక్,చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శనివారం పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని ఆర్థిక వ్యవస్థ లోటుందని ఆర్థిక భారం అయినప్పటికీ ప్రజలకిచ్చిన వాగ్దానాలను సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో నూటికి నూరు శాతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు.ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్లలోపు గృహ విద్యుత్ మాఫీ,500 లకే సిలిండర్,10 లక్షలకు ఆరోగ్యశ్రీ పెంపు అమలు చేశామని,11న ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంబిస్తామని చెప్పారు.రైతులకు మద్దతు ధర కల్పించి కల్లాల వద్ద ధాన్యం కొనుగోలుచేసి రైతుల కండ్లలో సంతోషాన్ని నింపుతామని లక్ష్మణ్‌కుమార్ ప్రకటించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్ద పీటవేస్తూనే అన్నివర్గాలను,అన్నిరంగాలను అభివృద్ధి పరుస్తామని పేర్కొన్నారు.ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన డిసెంబర్ 7 తర్వాత పెళ్లైన పేదింటి ఆడ బిడ్డకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారంపథకం వర్తిస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు.రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం విజయవంతమైందని దీనికోసం ప్రభుత్వం ఆర్టీసికి 300 కోట్లు రిపేమెంట్ చేసిందన్నారు.200 యూనిట్ల లోపు వాడుకున్న గృహ వినియోగదారులకు ఉచిత విద్యుత్ సౌకర్యం తెలంగాణలో చేపట్టగా 90 శాతం ప్రజలకు ఉపయోగపడుతుందని 200 యూనిట్ల కంటే ఎక్కువ కాల్చిన ఈ 200 యూనిట్లు ఉచితం మిగతాది డబ్బులు కట్టాలి,కానీ తెల్ల రేషన్‌కార్డు ఉండాలన్నారు.దేశంలో ఎక్కడా లేని పథకం 500 లకే సిలిండర్ అందిస్తున్నామని అన్నారు.దేశవ్యాప్తంగా రైల్వేలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి జీవన్‌రెడ్డి సూచించారు.రైల్వేలో జనరల్ బోగిల్లో ఈ సౌకర్యం వర్తింపచేస్తే బాగుటుందని,కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దృష్టికి తీసుకెళ్తానని జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు.జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ గత బారాసా ప్రభుత్వం ప్రజోపకర పథకాలను ప్రవేశపెట్టిందని చెప్పారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ మాట్లాడుతూ కళ్యాణలక్ష్మి పథకాన్ని దేశంలో ఎక్కడా లేని రాష్ట్రంలో కేసిఆర్ ప్రవేశపెట్టారన్నారు.కెసిఆర్ ముందు చూపున్న నాయకుడని ప్రశంసించారు.జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి,కౌన్సిలర్లు ఎంపిపి,కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాణి ప్రసాద్




**సిరిసిల్ల బ్యూరో, మార్చి 09, ప్రభాతవార్త:** ఫిలాంత్రోపిక్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ప్రముఖ రచయిత, బాల సాహితవేత్త డాక్టర్ రాణి ప్రసాద్ పాల్గొని ప్రసంగించారు. హైదరాబాద్‌లో జరిగిన ఉమెన్ ఐకాన్ అవార్డుల్లో శనివారం సిరిసిల్లకు చెందిన రాణి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాణి ప్రసాద్ మాట్లాడుతూ తాను బాల సాహిత్యంలో ఇప్పటి వరకు 50 పుస్తకాలను రాసినట్లు తెలిపారు. పిల్లలు స్కూల్స్‌కు వెళుతున్నారని అధికంగా చదివించడం కోసం హోంవర్క్‌లు, మార్కుల కోసం చదివించడంతో జైల్లలాగా స్కూల్స్, హస్టల్‌లు మారిపోయాయని తెలిపారు. ఆ ఒత్తిడి నుంచి ఉపశమనం కోసం తాను పిల్లల కోసం పుస్తకాలు రాస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ముందుకు సాగడం అభినందనీయమన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ముందుకు వస్తున్నారని తెలిపారు. సొసైటీ ప్రతినిధులు కవులు పాల్గొన్నారు.

# ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సహకారంతో జాబ్ మేళా

- జాబ్ మేళాలో పాల్గొన్న 1538 మంది అభ్యర్థులు
- 312 మంది అభ్యర్థుల ఎంపిక - చొరవతో యువతకు ఉపాధి అవకాశాలు
- 90 రోజుల వ్యవధిలో 30వేలకు పైగా నిరుద్యోగులకు ప్రభుత్వ నియామక పత్రాల అందజేత
- ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణా కేంద్రాల ఏర్పాటు
- పైరవీలకు ఆస్కారం లేకుండా మెరిట్ ప్రకారం మాత్రమే నియామకాలు
- శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు



పెద్దపల్లి, ప్రభాతవార్త: రాష్ట్రంలోని ప్రతి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తుందని పెద్దపల్లి ఎమ్మెలే య చింతకుంట విజయ రమణా రావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పెద్దపల్లిలోని నందన గార్డెన్స్‌లో తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టిఎస్-ఎస్‌టిఇపి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులు ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రత్యేక చొరవతో జాబ్ మేళాలు జిల్లాలోని ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో నిర్వహిస్తున్నామని అన్నారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన పలు రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు జాబ్ మేళాలో పాల్గొన్నాయని, పెద్దపల్లి నియోజక వర్గంలో ఇప్పటి వరకు 1400లకు పైగా యువకులు తమ పేరును రిజిస్టర్ చేసుకున్నారని, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం ఫాలో అప్ చేస్తుందని అన్నారు. ప్రైవేట్ రంగంలో గల ఉపాధి అవకాశాలు మన యువతకు అందే దిశగా వారికి అవసరమైన నైపుణ్య శిక్షణలు అందించేందుకు టాస్క్ కేంద్రాన్ని సైతం పెద్దపల్లిలో త్వరలో ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో ఆసక్తి గల నిరుద్యోగ యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నూతనంగా ఏర్పడిన ప్రజా ప్రభుత్వంలో 90 రోజుల వ్యవధిలో 30వేల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు మెరిట్ ఆధారంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందించామని అన్నారు. 11వేలకు పైగా టీచర్ ఉద్యోగాల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేసిందని, అదేవిధంగా గ్రూప్ ఉద్యోగాల ఖాళీల భర్తీ కోసం సైతం నోటిఫికేషన్ జారీ చేసిందని ఎమ్మెల్యే విజయ రమణా రావు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ఉద్యోగాల భర్తీ దిశగా చర్యలు తీసుకుంటున్నామని, ప్రభుత్వ రంగంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ అదే సమయంలో ప్రైవేట్ రంగంలోని ఉపాధి అవకాశాలను సైతం మనం అందిపుచ్చుకోవాలని అన్నారు. తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనల మేరకు పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్‌లోని డిసిఎస్ అండ్ స్టాఫింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ మెగా జాబ్ మేళా నిర్వహనకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని, 65 పైగా ప్రైవేట్ కంపెనీల మంచి హెచ్‌ఆర్‌లు జాబ్ మేళాలో పాల్గొని అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. మొత్తంగా 65 పైగా ప్రైవేట్ కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో మొత్తం 1538 మంది అభ్యర్థులు టిఎస్ ఎస్‌టిఇపి పోర్టల్ నందు తమ పేరును రిజిస్ట్రేషన్ చేసుకోగా, 312 మంది అభ్యర్థులు ఎంపిక అయినట్లు, 718 మందిలో అభ్యర్థులు షార్ట్ లిస్ట్‌లో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఎంపికైన అభ్యర్థులకు ఎమ్మెల్యే ఎంపిక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ ఎ.సురేష్, ధ్రువ్ కన్సల్టింగ్ సర్వీసెస్ డైరెక్టర్ సత్యవాణి, సిబ్బంది, సంబంధిత అధికారులు, పెద్దపల్లి పట్టణ కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులు మినపాల ప్రకాష్ రావు, నూగిల్ల మల్లయ్య, మాజీ ఎంపిపి గోపగాని సారయ్య గౌడ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, ఎరుకల రమేష్, దొడ్డుపల్లి జగదీష్, ఎండి.నదీమ్, పలు కంపెనీల హెచ్‌ఆర్‌లు, డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# కదనభేరి సభకు పార్కింగ్ స్థలాలు గుర్తింపు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ కదనభేరి సభకు వచ్చే వాహనాల కోసం పార్కింగ్ స్థలాలను గుర్తించినట్లు కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు. శనివారం ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఏర్పాట్లతో పాటు పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 12న ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో సాయంత్రం జరిగే కరీంనగర్ కదనభేరి సభకు హాజరవుతున్నారని, ఈ సభకు కరీంనగర్ పార్లమెంటులోని 7 నియోజకవర్గాల నుండి లక్షకు పైగా జనాలు వస్తారని వెల్లడించారు. కరీంనగర్ నుండి 20వేల మంది, మానకొండూర్, హుజూరాబాద్, హుస్నాబాద్, చొప్పదండి, వేములవాడ, సిరిసిల్ల, ఒక్కో నియోజకవర్గం నుండి 15 వేల మంది హాజరవుతున్నట్లు చెప్పారు. కదనభేరి సభకు వచ్చే వాహనాలకు సెయింట్ జాన్, సెయింట్ అల్ఫోర్స్ పాఠశాలలో, కరీంనగర్, చొప్పదండి నియోజకవర్గాల నుండి వచ్చే వాహనాల కోసం రేకుర్తి, ఈద్గా, శుభం గార్డెన్‌లో, కార్లు, ఆటోలతో పాటు చిన్న వాహనాలను డి మార్ట్ వద్ద పార్కింగ్ స్థలం గుర్తించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్, మాజీ గ్రంథాలయ చైర్మన్‌లు ఏనుగు రవీందర్ రెడ్డి, పొన్నం అనిల్, కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, గంధె మహేష్, ఏసిపి విజయ్ కుమార్, సీఐలు సృజన్‌కుమార్, ఓ.రమేష్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పర్శ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## గ్రానైట్ బండ జారితే బతుకు గల్లంతేనా ?

**- కనీస నిబంధనల పాటింపు ఎవరి చేతుల్లో ఉన్నది**

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలో వివిధ గ్రామాల్లో యథేచ్ఛగా క్వారీ, గ్రానైట్ వ్యాపారం చేసుకుంటున్నారు. ఈ వ్యాపారంలో భాగంగా వందలాది క్వింటాళ్ళ బరువుతో నిత్యం లారీల్లో కనీస నిబంధనలు పాటించకుండా గ్రానైట్ బండరాళ్ళను జనావాసాల్లో నుండి యథేచ్ఛగా తరలిస్తున్నారు. తరలించే క్రమంలో భాగంగా ఒకవేళ బండ జారితే బతుకు గల్లంతేనా అని అంటున్నారు. అయితే ఈ రాళ్ళను తరలించే ప్రక్రియలో భాగంగా రోడ్డుపై పక్కనుండే లారీలు వెళ్ళే క్రమంలో వాహనదారులు, బాటసారులు భయంతో జంకుతున్నారు. కనీసం వీటి తరలింపునకు సంబంధించిన రక్షణ మార్గాలు పాటించాలని, దినంలో కాకుండా రాత్రి పూట తరలింపు అయితే ప్రమాదాలకు చాన్స్‌లు తక్కువగా ఉంటయని, అన్ని రకాల అనుమతులు, నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాలు జరగకుండా, ఎవరికి ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని మండల ప్రజలు కోరుకుంటున్నారు.




## మొక్కజొన్న పంటతో అధిక లాభాలు

**వరితో పోలిస్తే ఖర్చు తక్కువ దిగుబడి ఎక్కువ**

**జీరో టిల్లేజ విధానంలో మొక్కజొన్న సాగుపై రైతులు మొగ్గుచూపాలి**

**రబీ సీజన్లో మొక్కజొన్న దిగుబడి ఎక్కువ వచ్చే అవకాశాలు**

**మొక్కజొన్న పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జీరో టిల్లేజ విధానంలో మొక్కజొన్న సాగుపై రైతులు మొగ్గు చూపాలని,వరి పంటతో పోలిస్తే మొక్కజొన్న సాగులో తక్కువ ఖర్చు,నీరు ఉపయోగం తక్కువతో అధిక దిగుబడి పొందవచ్చునని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారిణి బి.వాణి అన్నారు.జగిత్యాల అర్బన్ మండలంలోని మోతె గ్రామానికి చెందిన బద్దం రాజేందర్‌రెడ్డి వరి మాగన్నుల్లో దుక్కి దున్నకుండ సాగు చేసిన మొక్కజొన్న పంటను వాణి శనివారం సందర్శించారు.అనంతరం మాట్లాడుతూ వానాకాలం వరి పంట కోసిన తర్వాత యాసంగిలో తిరిగి వరిని సాగు చేయుటకు సరిపడా నీళ్ళు లేని భూమిలోని తేమని,పోషకాలను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం కోసం రైతులు ఈ విధాన సాగుని అనుసరించాలన్నారు.ఈ విధానంలో మొక్కలను 60x20 సెంటీ మీటర్ల దూరం ఉండేలా విత్తుకోవాలన్నారు. తక్కువ కూలీలు,తక్కువ ఖర్చుతో పైర్లు సాగు వల్ల రైతులకు పెట్టుబడి ఖర్చులు తగ్గుతున్నాయి.జీరో టిల్లేజ వ్యవసాయం కాకుండా నేలను దున్ని,మొత్తటి దుక్కి తయారు చేసుకొని పైరు విత్తుకోవాలంటే సమయం వృధా అవుతుందన్నారు.కొన్ని సందర్భాల్లో యాసంగి పంట సాగు చేయలేని పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.ఈ క్రమంలోనే రైతులు తక్కువ ఖర్చులో అనువుగా ఉన్న జీరో టిల్లేజ వ్యవసాయం వైపు మొగ్గు చూపాల్సిన అవసరం ఉందని అన్నారు.వారిపై కంటే ఖర్చు తక్కువగా ఉంటుందని నీటి వాడకం చాలా తక్కువగా ఉంటుందని అందుకే రైతులు మొక్కజొన్న పంట సాగు చేయాలని పేర్కొన్నారు.అలాగే యాసంగిలో మొక్కజొన్న ఎక్కువ దిగుబడి వస్తుందని సుమారు ఎకరాకు 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎఇవో నాగరాజు,రైతులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## ఉత్సహంగా కొనసాగిన అల్ఫోర్స్ కౌస్తుబమ్






**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఫ్యూచర్ ఆఫ్ జెనెక్స్ట్ మైదానంలో శనివారం కౌస్తుబం పేరుతో నిర్వహించబడిన పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథులుగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, డాక్టర్ ఎల్.రాజభాస్కర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి చదువుల స్వరూపిణి సరస్వతిమాత విగ్రహానికి పూలమాల వేసి, జ్యోతిప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల వల్ల ఉల్లాసం కలడమే కాకుండా విజయాల పట్ల ఆసక్తి పెరుగుతుంది అన్నారు. విద్యార్థులు ఆరోగ్యకరంగా ఉండాలని, చదువులోని వివిధ విషయాలను తెలుసుకోవాలని, వాటికి సంబంధించిన వివిధ పోటీ పరీక్షలలో పాల్గొని ఘనవిజయాలను నమోదు చేయాలని చెప్పారు. తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశాలను వమ్ముకాకుండా చూడాలని, వారు చేసే ప్రతి పని మీ కోసమేనని గుర్తుచేస్తూ ప్రతి ఒక్కరు క్రమం తప్పకుండా పలు పనులను ఎటువంటి వాయిదా లేకుండా త్వరగతిన చేయాలని సూచించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు నృత్యాలు, నాటికలు, ఆలపించిన గేయాలు చాలా ఆకర్షించాయి. విద్యార్థులు చేసిన మైమ్ షో ప్రత్యేక ఆకర్షనగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో చైర్మన్, వైస్ చైర్మన్ల సన్మాన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజ్జన్న

**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, వైస్ చైర్మన్ తాళ్ళపల్లి సదయ్య తో పాటు డైరెక్టర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు కు స్వాగతం పలికి వారిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డిని, వైస్ చైర్మన్ తాళ్ళపల్లి సదయ్యను పాల్గొన్న డైరెక్టర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ.... ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని అభివృద్ధి చేయడానికి రైతులకు కొత్త లోన్లు, సహకార సంఘం బ్యాంక్ లో డిపాజిట్లు, కొత్త బ్యాంక్ అకౌంట్లు తెరిపించి ప్రజలకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని అదే విధంగా ఆనాటి సిఎం వైయస్ రాజశేఖర రెడ్డి ఉన్న సమయంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారని వారన్నారు. రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రాలలో ఎలాంటి తరుగు పేరు మీద కటింగులు లేకుండా చేస్తామని వారన్నారు. గ్రామాలలో సొసైటీల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు లేకుండా చేస్తామని అన్నారు. అదే విధంగా ఎన్నికలలో నేను చెప్పిన విధంగా మానేరు నీళ్ళు పోత్కపల్లి గ్రామ ప్రజలకు తాగిస్తానని చెప్పిన మాట కు 40 లక్షల రూపాయలు మంజూరు చేశామని వారన్నారు. అనంతరం గ్రామంలో నూతన కుమ్మరి సేవా సంఘం కమ్యూనిటి హాల్ కు సిడిపి నిధుల నుండి 5 లక్షలు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు డిఎంఎఫ్టి నిధుల కింద 10 లక్షల కింద 15 లక్షల రూపాయలకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సింగిల్ విండో డైరెక్టర్ మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఎంపిడివో జి. తిరుపతి, ఎంపివో వాజీద్, సీఈవో అంజిరెడ్డి, ఏఈ సమ్మిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కొట్టే దేవేందర్, గుగులోతు పర్శ నాయక్, కాంతాల సమ్మిరెడ్డి, కోట విజయ, కట్కూరి కవిత, చింతం కుమారస్వామి, కాంట్రాక్టర్ విజేందర్ రెడ్డి, ఎంపిపిలు అంబాల కొమురయ్య, పిట్టల రవి కుమార్, ఎంపిటిసి రాగిణి రవీందర్ రెడ్డి, మాజీ సర్పంచులు అంకం రమేష్, పడాల రాజు రెడ్డి, రజనీకాంత్, కంకణాల భాస్కర్ రెడ్డి, రవి, కోట సత్యనారాయణ రెడ్డి, నోముల సాగర్ రెడ్డి, ఐలయ్య, పుల్లూరి పృథ్వీరాజ్, గోలి లింగారెడ్డి, వంగ శ్రీనివాస్, రౌతు మనోజ్, క్రాంతివీర్, గుగులోతు నిమ్ము, గుగులోతు మోహన్, గుగులోతు సతీష్, రాచర్ల రాకేష్, కట్కూరి సమ్మిరెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హుజూరాబాద్ వార్త

# మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై జాగ్రత్త వహించాలి



**కమలాపూర్, ప్రభాత వార్త:**

మహిళల హక్కులతో పాటు బాధ్యతలు నిర్వహించే అవసరం అందరికి ఉందని కాంప్లెక్స్ హెచ్ఎం రాజ మల్లయ్య పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమలాపూర్ (బాయ్స్) కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులతో ప్రశాంతి, సైన్స్ స్కూల్ అసిస్టెంట్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ పరిధిలోని మహిళా ఉపాధ్యాయులతో పాటుగా జడ్పిహెచ్ఎస్ కమలాపూర్ బాయ్స్ లోని మహిళా ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రాజమల్లయ్య అతిధిగా పాల్గొని మహిళల సమస్యలు, పరిష్కార మార్గాలు, ప్రస్తుత సమాజంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు మొదలగు అన్ని విషయాల మీద చర్చించారు. మహిళల హక్కులతో పాటు బాధ్యతలు కూడా నిర్వర్తించాల్సిన అవసరం ప్రతి వ్యక్తికి ఉందన్నారు. అనంతరం కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. రాజమల్లయ్య శాలువాలతో కాంప్లెక్స్ పరిధిలోని మహిళా టీచర్స్ అందరిని సన్మానించారు. ఉపాధ్యాయునీలు అంజనీ దేవి, సువర్ణ, ఉషారమణి, ఉషా రాణి, వాణిశ్రీ, సిహెచ్ మమత, పద్మ, మాధురి, ప్రభావతి, అన్నమ్మ, జయ, మాధవి లత, స్వరూప, రాణి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వభారతి హైస్కూల్ లో ఘనంగా వీడ్కోలు సమావేశం




**కమలాపూర్, ప్రభాత వార్త:**

పట్టుదల, ఏకాగ్రతతో చదివితే సాధించలేనిదేమి లేదని ఎంఈవో రామ్ కిషన్ రాజు అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వభారతి హైస్కూల్ లో 9వ తరగతి విద్యార్థులు పదోతరగతి విద్యార్థులకు శనివారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులుగా ఎంఈవో రామ్ కిషన్ రాజు, ఎస్ఐ వీరభద్ర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాం కిషన్‌రాజు, ఎస్ఐ వీరభద్ర రావులు మాట్లాడుతూ పరీక్షలకు సమయం తక్కువగా ఉన్నందున విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పది ఫలితాల్లో ప్రతి ఒక్కరు 10 జిపిఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు 10వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేందుకు నిర్ధేశిత ప్రణాళికలను అనుసరించాలని అన్నారు. పది ఫలితాలు విద్యార్ధి భవితను దిశానిర్దేశం చేస్తాయని, విద్యార్థి సమగ్ర అభివృద్ధికి సూచికగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ మధుబాబు, రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

## మానసిక వైద్య నిపుణులు ప్రహసిత్



**కమలాపూర్, ప్రభాత వార్త:**

పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఒత్తిడికి, ఆందోళనకు గురికాకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ప్రహసిత్ అన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి సంక్షేమ గురుకుల బాలుర, బాలికల పాఠశాలలో 10వ తరగతి పరీక్షకు సిద్ధమవుతున్న విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఆత్మవిశ్వాసంతో, ఒత్తిడి, ఆందోళనకు గురికాకుండా నిర్భయంగా పరీక్షలు రాయాలని కోరారు. విద్యార్థులు పాజిటివ్ ఆలోచనలతో మానసిక ప్రశాంతతతో తమ చదువును కొనసాగించాలని, వేకువజామున లేచి చదవడం పట్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుందని, దానితో జ్ఞాపకశక్తి ఎక్కువగా ఉంటుందని సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌లు ఓదెల మల్లయ్య, ప్రపుల్లాదేవి, ఏటిపి రవి, నిహారిక, ఉపాధ్యాయులు రచిత, విజయ్, సాధన, కవిత, అయేషా, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు



**గోదావరిఖని ప్రభాతవార్త.**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని యైటింక్లయిన్‌కాలనీ కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహాశివరాత్రి జాగరణ మహోత్సవంలో భాగంగా శుక్రవారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు అబ్దుల్ కలాం స్టేడియంలో ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి కెవిన్ ఫ్రెండ్లీ చైర్మన్ వినోద్ కుక్కునూర్, వైస్ చైర్మన్ కవిత కుక్కునూర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోటీలో పాల్గొన్న 16 టీం సభ్యులను ఉద్దేశించి వినోద్ కుక్కునూర్ మాట్లాడారు. ముందుగా టీం సభ్యులకు యైటింకక్లయిన్‌కాలనీ ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడమే ముఖ్యమని అన్నారు. కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో యైటింక్లయిన్‌కాలనీలో మహాశివరాత్రి జాగరణ పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు చేసినట్లు గుర్తు చేశారు. అదేవిధంగా మునుముందు కూడా విద్యార్థులకు, యువకులకు కెవిన్ ఫ్రెండ్లీ ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో 15వ, 16వ డివిజన్ల కార్పొరేటర్లు బదావత్ శంకర్ నాయక్, మందల కిషన్ రెడ్డి, కెవిన్ ఫ్రెండ్లీ అసోసియేషన్ యైటింక్లయిన్‌కాలనీ అధ్యక్షుడు ఎండి.ఫయాజ్, పాశం శ్రీనివాస్ యాదవ్, ఎండి.గఫూర్, కెవిన్ ఫ్రెండ్లీ సభ్యులు పాల్గొన్నారు.

# ఎంపీ బండి సంజయ్‌ను కలిసి ముస్తాబాద్ బిజెపి నాయకులు

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ప్రజాహిత యాత్ర 2లో భాగంగా చొప్పదండి నియోజక వర్గంలోని రామడుగులో బిజెపి కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌ను ముస్తాబాద్ మండల బిజెపి నాయకులు కలిశారు. గ్రామాల అభివృద్ధి కోసం ఈ సందర్భంగా ఆయనకు నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. అదేవిధంగా నాయకులు ఎంపీ బండి సంజయ్‌కు అయోధ్య రామమందిరం ప్రసాదాన్ని అందజేసి, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ముస్తాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు మెరుగు అంజా గౌడ్, అధికార ప్రతినిధి సంతోష్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యాలయ సహాయ కార్యదర్శి బాధ నరేష్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏళ్ల గిరిధర్ తదితరులున్నారు.

# సిరిసిల్ల రాజయ్యను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మన్ గా నూతనంగా నియామకం అయిన సిరిసిల్ల రాజయ్య (మాజీ ఎంపి) ని శనివారం హన్మకొండ లోని వారి నివాసంలో జమ్మికుంట కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకం జరిపిన సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కసుబోజుల వెంకన్న, సుంకరి రమేష్, ఎండి సలీం, యగ్గని శ్రీనివాస్, చిన్నింటి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో మహా అన్నదానం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండల కేంద్రంలోని శివాలయంలో, నర్సింగాపూర్ గ్రామంలోని ఉమా మహేశ్వర ఆలయంలో ఆలయ కమిటి ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలలో భాగంగా శనివారం ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంనకు సుమారు రెండు వేల మంది హాజరయ్యారు. ఈ సందర్భంగా భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

# సిఐని మార్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు..



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఇన్‌స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఇ. హరికృష్ణ ని శనివారం టిపిసిసి కో ఆర్డినేటర్ తౌటం రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దేశిని ఐలయ్య గౌడ్, మండల బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ఈజ్జిగిరి దేవేందర్ లు సిఐ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా కమలాపూర్ మండలంలో అక్రమ వ్యాపారాలపై ఇసుక మాఫియా, భూ మాఫియా పై ఉక్కు పాదం మోపాలని కోరుతూ శాంతి భద్రతల పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ తరపున పోలీస్ శాఖకు సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు.

# రాష్ట్రం హోంశాఖ మంత్రిని వెంటనే నియమించాలి.. వాసు వడ్లూరి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



రాష్ట్రం హోంశాఖ మంత్రిని వెంటనే నియమించాలని జేడిఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వాసు వడ్లూరి ప్రభుత్వానికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనప్పటికి రాష్ట్రానికి హోంశాఖ మంత్రిని నియమించలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న దృష్ట్యా అలాగే రాష్ట్రంలో శాంతిభద్రతలను పర్యవేక్షించి కాపాడేందుకు తెలంగాణ రాష్ట్రానికి హోంశాఖ మంత్రిని వెంటనే నియమించాలని సిఎం రేవంత్ రెడ్డిని కోరారు.

పెద్దపల్లి వార్త

# అభివృద్ధి, సంక్షేమమే మా ధ్యేయం

**- జడ్పిటిసి నాగం కుమార్**

చందుర్తి, ప్రభాతవార్త.

అభివృద్ధి, సంక్షేమమే తమ ధ్యేయమని చందుర్తి జడ్పిటిసి నాగం కుమార్ అన్నారు. చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని పదో వార్డులో ఐదు లక్షల రూపాయల ఈజిఎస్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డుకు జడ్పిటిసి నాగం కుమార్ శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ప్రాంత ముద్దు బిడ్డ ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గెలిచిన రెండు నెలల కాలంలోనే దాదాపు రెండు కోట్ల 50లక్షల వరకు నిధులు తీసుకొచ్చి వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని అన్నారు. పంట పొలాలకు సాగునీటికి సంబంధించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారని, మూడు నాలుగు రోజులలో మండలానికి సాగునీరు చేరే విధంగా చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గొట్ట ప్రభాకర్, బొజ్జ మల్లేశం, పత్తిపాక శంకర్, చంటి ప్రసాద్, వెంకటేష్, లింగాల రవి, మల్లారపు రాజయ్య, ఈసరి శ్రీను, నగరం శంకర్, పులి సత్యం తదితరులున్నారు.

## కదన బేరి బహిరంగ సభను విజయవంతం చేయాలి

- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజన్న




తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలోకదన బేరి బహిరంగ సభ పోస్టర్‌ను మండల బిఆర ఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాజన్న మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన కరీంనగర్‌లో జరుగబోయే కదనబేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని అన్నారు. మండలం నుంచి పెద్ద ఎత్తున సభకు తరలి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, ఫ్యాక్స్ చైర్మన్లు కోడూరు భాస్కర్, బండి దేవదాస్, యూత్ మండల అధ్యక్షుడు ఆవధూత మహేందర్, నాయకులు పడగల రాజు, బైరి రమేష్, కందుకూరి రామగౌడ్, సిలివేరి నర్సయ్య, మదన్ రెడ్డి, అడగట్ల భాస్కర్, గొట్ల ఐలయ్య, ఆగం రావు, చంద్రా రావు, ప్రసాద్ గౌడ్, హమీద్, అనిల్ గౌడ్, ఆత్మకూరు శ్రీనివాస్, బాలైడ్డి, ప్రేమ్ తదితరులున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన ఎన్గల్ శివాలయం

- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



చందుర్తి, ప్రభాతవార్త.

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని చందుర్తి మండల ఎన్గల్ శివాలయం భక్తులతో కిటకిటలాడింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ శివుని ఆశీస్సులతో చల్లగా ఉండాలని కోరారు. గ్రామ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. అనంతరం గ్రామస్తుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నాగం కుమార్, నాయకులు ఎనగంటి శంకర్, గస్కంటి ప్రభాకర్, గంగాధర్, లండే తిరుపతి, సత్యం, పొన్నాల శ్రీనివాస రావు, తిప్పని శ్రీనివాస్, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## సింగిల్ విండో సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయాలి



చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి సింగిల్ విండో సర్వసభ్య సమావేశాన్ని వెంటనే నిర్వహించాలని సహకార సంఘం వైస్ చైర్మన్ పుల్కం మోహన్, డైరెక్టర్ పుల్కం లచ్చయ్యలు అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేసి, రైతులకు సంబంధించి లావాదేవీలను వివరించాలని అన్నారు. సంఘం డైరెక్టర్లు ఏడు లక్షల రూపాయల ఎరువుల బస్తాలను తీసుకు వెళ్లి డబ్బులు చెల్లించకపోవడం బాధాకరమని, తాము కొంత మేర బకాయిలు ఉన్నప్పటికీ పది రోజుల క్రితం చెల్లించడం జరిగిందని, మిగతా వారి వద్ద నుంచి ఎందుకు డబ్బులు రికవరీ చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగిలిపోయిన డైరెక్టర్ల నుంచి వెంటనే ఎరువుల బస్తాల డబ్బులు వసూలు చేయాలని అన్నారు. 2021-22 సంవత్సరానికి సంబంధించి రైతులకు వచ్చిన 14లక్షల మూడు శాతం వడ్డీని వెంటననే ఖాతాలో జమా చేయాలని అన్నారు. అలాగే కొంత మంది చాలా రోజుల క్రితం వ్యక్తిగతంగా తీసుకున్న 20లక్షల రూపాయల బకాయిలను వసూలు చేయనున్నారు. వెంటనే వీటన్నింటిని పరిష్కరించాలని సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ కోరారు.

## జాబ్ మేళాను నిరుద్యోగులు వినియోగించుకోవాలి

**- మెగా జాబ్‌మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్**

**- పాల్గొన్న విద్యార్థులు, పలు కంపెనీలు**



గోదావరిఖని, ప్రభాతవార్త.

జాబ్ మేళాను అర్హత గల విద్యావంతులు సద్వి నియోగం చేసుకోవాలని రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని నిరుద్యోగ యువత అధైర్యపొడద్దని, ధైర్యంగా ఉండి అవకాశాలు వచ్చినప్పుడు సత్తా చూపించి, ఉద్యోగం పొందాలని ఆయన సూచించారు. శనివారం ఉదయం గోదావరిఖని పట్టణంలోని జవహార్ లాల్ నెహ్రూ స్టేడియంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ యూత్ సర్వీసెస్, గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జ్యోతి ప్రజల్వన చేసి, మెగా జాబ్ మేళాను ప్రారంభించి, విచ్చేసిన నిరుద్యోగ యువతను ఉద్దేశించి, మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తానని ఇచ్చిన మాటలో భాగంగా, నేడు దాదాపు 65 కంపెనీలతో దాదాపుగా 5వేల ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయని, కావునా ప్రతి ఒక్కరూ నిరుద్యోగ యువత ఇంత చక్కని ఉపాధి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం జాబ్ మేళాలో ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులకు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కమిషనరేట్ పరిధి పోలీస్ సిబ్బంది, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల యువజన నాయకులు, నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం

- కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు భాస్కర్



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలం తాడూర్ గ్రామ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివపార్వతుల కల్యాణం వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ కన్నుల పండుగగా జరిగింది. ఈ కల్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఇందులో భక్తులు ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు చెల్లించుకున్నారు. శివపార్వతుల కల్యాణానికి 5016 రూపాయలను మిరల భాస్కర్ యాదవ్ ఆలయ కమిటీకి అందజేశారు. ఈ కల్యాణ మహోత్సవంలో మాజీ సర్పంచ్ సురభి సరిత నవీన్ రావు, ఆలయ కమిటీ నిర్వహకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పురాతన శివాలయం దగ్గర ఫ్యాక్స్ వైస్ చైర్మన్ రమణారెడ్డి అన్నదానం

- కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపిపి పడిగెల మానస



తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని పురాతన శివాలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగు మామిడి వెంకట రమణా రెడ్డి నవ్య దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఎంపిపి పడిగెల మానస ప్రారంభించారు. భక్తులు అన్నదాన కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శివాలయం దగ్గర అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన రమణా రెడ్డికి భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్ గౌడ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాజన్న, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, కాంగ్రెస్ నాయకులు వైద్య శివప్రసాద్, మోరం లక్ష్మిరాజం, జాగృతి మండల అధ్యక్షులు కందుకూరి రామగౌడ్, ఎంపిటిసి దుర్గాప్రసాద్, నాయకులు నర్సయ్య, ఆంజనేయులు, ఆసాని జయశ్రీ, కోడం సంధ్యారాణి, ఆసాని లావణ్య, దేవాలయ పూజారులు దొడ్డి భాస్కర్, శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులున్నారు.

## ఐదుగురు బిఆర్ఎస్ కౌన్సెలర్ల సస్పెండ్

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఈ నెల 7వ తేదీన జరిగిన వైస్ చైర్మన్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ప్రకటించిన వైస్ చైర్మన్ అభ్యర్థి మారం కుమార్‌కు వ్యతిరేకంగా ఓటు వేసి బాధ్యతా రాహిత్యంగా ప్రవర్తించిన ఐదుగురు కౌన్సెలర్లను సస్పెండ్ చేస్తూ పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ అధ్యక్షులు తోట ఆగయ్య ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందులో 2వ వార్డు కౌన్సెలర్ మిద్దెల జయ, 11వ వార్డు కౌన్సెలర్ యాచమనేని శ్రీనివాస రావు, 5వ వార్డు కౌన్సెలర్ జడల లక్ష్మి, 23వ వార్డు కౌన్సెలర్ మధు రాజేందర్ శర్మ, 26వ వార్డు కౌన్సెలర్ ముప్పిడి సునందలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు. మిగతా వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని తెలిపారు.

# వడగళ్ల వాన రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలి

**- రైతుల విషయంలో కాంగ్రెస్, తెరాస రెండు దొందూ దొందే**



చొప్పదండి ప్రభాతవార్త:
వడగళ్ల వాన బాదితుల విషయంలో గత ప్రభుత్వం ఇచ్చిన ఎకరాకు పదివేల నష్ట పరిహారం ఇప్పటివరకు ప్రభుత్వం ఎందుకు అమలు చేయదో కాంగ్రెస్ నాయకులు వివరణ ఇవ్వాలని బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు చొప్పదండి మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్దిదారులను కలిసే లాబార్తి మిలన్ కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ వడగళ్ల తో నష్టపోయిన రైతులకు సహాయం చేయకుండా కాంగ్రెస్ తెరాసలు పరస్పరం విమర్శించుకోవడం చూస్తుంటే మొగుడిని ఆకలితో మాడ్చడానికి సవతులు పోట్లాడుక్కు చందంగా ఉంది తప్ప రైతుల వెతలు తీర్చేదిగా లేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీని ప్రస్తుతం ప్రభుత్వం నెరవేర్చేందుకు ఏ చట్టం ఏ రాజ్యాంగం అడ్డుపడుతుందో జిల్ల మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ జిల్లా వడగళ్ల వాన బాదిత రైతులకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు. కాలువల్లో నీళ్ల రాక టెయిల్ ఎండ్ పోలాలు ఎండుతున్నాయని నీరు సంక్రమంగా విడుదల చేసేలా జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చర్యలు తీసుకోవాలని కోరారు. నీళ్ల రాకపోలాలు ఎండుతున్న రైతులు పరామర్శించడానికి మెడిగడ్డలో నాసిరకం బ్యారేజి నిర్మించిన తెరాస నాయకులు బయలు దేరడం చూస్తుంటే హంతకులే హతుని కుటుంబాన్ని ఒదార్చిన చందంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ నాయకులు ప్రతి పక్షాలపై విమర్శలు మానుకుని కాలువలకు సక్రమంగా నీళ్ల వదలాలలని వడగళ్ల వాన బాదితులకు నష్టపరిహారం చెల్లించాలని రైతు బరోసా నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్లాపూర్ ఎంపిటిసి బత్తుల లక్ష్మినారాయణ, గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, శ్రీనివాస్, మండల ఉపాధ్యాక్షులు బద్దెనపల్లి రాజేందర్, రామడుగు ప్రశాంత్, మహేష్, కంకణాల సంతోష్‌కుమార్, కొస్న సత్యనారాయణ రెడ్డి, నర్సయ్య, తదితరులు పాల్గోన్నారు.

# మృతున్ని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



చొప్పదండి ప్రభాతవార్త:
మండల పరిదిలోని ఆర్నకొండ గ్రామానిక చెందిన మృతుని కుటుంబాన్ని చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లిసత్యం పరామర్శించారు. ఈ మేరకు మార్కెట్ కమిటిమాజీ డైరెక్టర్ ఆశోద రాజయ్య బార్య గత కొద్ది రోజుల క్రిందట మృతిచెందగా ఆయనను పరామర్శించి ప్రగాఢ సానుబూతి తెలిపారు. మృతికి గల కారణాలను స్వయంగా అడిగి తెల్సు కున్నారు. మనోధైర్యంతో మనో నిబ్బరంతో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మునిగాల చందుగౌడ్, మచ్చ రమేష్, పలువురు నాయకులు పాల్గోన్నారు.

# మెగా జాబ్ మేళాతో నిరుద్యోగుల్లో వెల్లివిరిసిన ఆనందం

**- జిల్లాలో టిఎస్-ఎస్‌టిఇపి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా**

**- పెద్దపల్లిలో 312 మంది అభ్యర్థులు, గోదావరిఖనిలో 386 మంది అభ్యర్థుల ఎంపిక**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
మెగా జాబ్ మేళాలో కొలువులతో జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులతో ఆనందం వెల్లి విరిసింది. ఉన్నత చదువులు చదివి ఎలాంటి ఉద్యోగాలు లేక ఖాళీగా ఉంటున్న నిరుద్యోగ యువతీ, యువకులకు జిల్లాలో జాబ్ మేళా నిర్వహణ కొంత ఊరటనిచ్చింది. పై చదువులు చదివిన ఖాళీగా ఉంటున్నామనే నిరుత్సాహంలో నిరుద్యోగ యువతీ, యువకులు ఉంటుండగా, పెద్ద పెద్ద చదువులు చదివిన తమ కొడుకులు, కూతుర్లకు ఎలాంటి ఉద్యోగాలు లభించడం లేదని తల్లిదండ్రులు బాధలో ఉంటున్న నేపథ్యంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సూచనలతో పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన జాబ్ మేళా నిరుద్యోగ యువతీ, యువకుల్లో కొంత ఉత్సాహాన్ని నింపింది. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో, గోదావరిఖనిలోని సింగరేణి స్టేడియం వేదికలుగా తెలంగాణ స్టేట్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంప్లాయిమెంట్ ప్రమోషన్ (టిఎస్-ఎస్‌టిఇపి) ఆధ్వర్యంలో మేళా జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐటి, ఫార్మసీ, భవన నిర్మాణ రంగం, మార్కెటింగ్, హెల్త్, హాస్పిటాలిటీ మొదలైన రంగాలకు చెందిన కంపెనీలు తమ ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ జాబ్ మేళాలో పాల్గొన్నాయి. పెద్దపల్లి నియోజక వర్గంలో ఇప్పటి వరకు 1400లకు పైగాయువకులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించే వరకు ప్రభుత్వం దీన్ని ద్వారా ఫాలో అప్ చేస్తుందని అన్నారు. కాగా మొత్తం 65కు పైగా ప్రైవేట్ కంపెనీలచే నిర్వహించిన ఈ జాబ్ మేళాలో పెద్దపల్లి నుంచి మొత్తం 1538 మంది అభ్యర్థులు టిఎస్ ఎస్‌టిఇపి పోర్టల్‌లో తమ పేరును నమోదు చేసుకోగా శనివారం జరిగిన జాబ్ మేళాలో 312 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. 718 మంది అభ్యర్థులు షార్ట్ లిస్ట్‌లో ఉన్నారు. రామగుండం నియోజక వర్గ పరిధిలో మొత్తం టిఎస్ ఎస్‌టిఇపి పోర్టల్‌లో 1951 అభ్యర్థులు తమ పేర్లను రిజిస్టర్ చేసుకోగా, 386 మంది అభ్యర్థులు ఎంపిక కాగా, మిగిలిన 789 మంది అభ్యర్థులు షార్ట్‌లిస్ట్‌లో ఉన్నారు. అనంతరం జాబ్‌మేళాలో ఎన్నికైన అభ్యర్థులకు పెద్దపల్లిలో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, రామగుండంలో ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ ఆయా కంపెనీల ప్రతినిధులతో కలిసి ఉద్యోగ నియమాక ఉత్తర్వులను అందజేశారు. నిరుద్యోగంతో బాధ పడుతున్న తమకు ప్రైవేట్ కంపెనీలలో జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేసిన రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నిరుద్యోగులు కృతజ్ఞతలు తెలుపుతూ, ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు తమ సంతోషాన్ని వ్యక్త పరిచారు.

# ఫాజుల్ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం



వేములవాడ రూరల్, ప్రభాత వార్త:
ఫాజుల్‌నగర్ గ్రామ పంచాయతీ ఆవరణలో అంతర్జాతీయ జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామ స్థాయి సిబ్బందిని వైస్ ఎంపిపి జక్కుల కవిత తిరుపతి ఆధ్వర్యంలో గ్రామ స్థాయి సిబ్బంది, అంగన్‌వాడీ, ఆశ, ఏఎన్ఎం, విఓఎ, మహిళ సంఘం సభ్యులను ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... భారత ప్రధాని నరేంద్ర మోడీ మహిళలకు పెద్దపీట వేస్తూ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ మైనార్టీ మహిళలకు త్రిబుల్ తలక్ తొలగించి దేశమంతా ఏకతాటి మీదికి తీసుకొచ్చిన మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ మరొక్కసారి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవ రావు, ఏఎన్ఎం లత, ఆశ రాజేశ్వరి, అంగన్‌వాడీ విజయ, రాజేశ్వరి, విఓఎ జలజ, రాధ, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీను, మహిళ సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు

# చొప్పదండి వార్త



## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



చొప్పదండి ప్రభాతవార్త:
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నెహ్రూ యువకేంద్ర ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నెహ్రూ యువకేంద్ర ఆద్వర్యంలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నారిశక్తి ఫిట్‌నెస్ కార్యక్రమంల స్థానిక గురుకుల మహిళా పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా నాల్గవ వార్డు కౌన్సిలర్ చేపూరి హేమ సత్యనారాయణ హజరై మాట్లాడుతూ మహిళా శక్తివంతురాలు అయినప్పుడే దేశం శక్తియుతం అవుతుందనే నినాదంతో నెహ్రూ యువకేంద్ర ఆద్వర్యంలో దేశ వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అన్నారు. విభిన్న రంగాల్లో మహిళలు సాధిస్తున్న అపూర్వమైన విజయాలు నారశక్తిని చాటుతున్నాయని అన్నారు. బారతదేశంలోని బాలికల సంక్షేమం కోసం వారి చదువుల కోసం నరేంద్రమోడి భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం బేటీ బచావో బేటి పడావో, మహిళా రిజర్వేషన్ బిల్లు, ఒలంపిక్స్ గెమ్స్ లో మహిళలకు ప్రాధాన్యత కేంద్రమంత్రి వర్గంలో మహిళా మంత్రులకు ప్రాధాన్యత, అదేవిదంగా గిరిజన మహిళకు రాష్ట్రపతి లాంటి విషయాల్లో మహిళలకు మోడి కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. ప్రతి ఒక్కరూ అలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని మహిళలుఅన్ని రంగాల్లో రానించాలని కోరారు. అనంతరం రన్నింగ్ పోటీలో పాల్గోని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపాల్ స్వాతి, ఇంచార్జీ ప్రిన్సిపాల్ దీప్తి, ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, జాతీయ జెండా ఆవిష్కరణ



రామడుగు ప్రభాతవార్త:
మండలంలోని గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపి నిధుల నుండి కొనుగోలు చేసిన నూతన అంబులెన్స్‌ను గ్రామస్థుల సహాకారంతో నేచర్ యూత్ క్లబ్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన 56 ఫీట్ల బారీ జాతీయ జెండాను శనివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఇరువురు కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా గ్రామంలో నిత్యం జనగణమన ఆలపించడం జిల్లాకే గర్వకారణమని మువ్వన్నెల జాతీయ జెండాను చూస్తుంటే భారతీయుడుగా ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఉపాధి హామీ పనులతో చేపట్టిన ఐదు లక్షల సిసి రోడ్డు పనులు, తిరుమలాపూర్ గ్రామంలో ప్రారంభంకానున్న ఐదు లక్షల సిసి రోడ్డు పనులకు ఎంపి బండి సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బిజేపి పార్టీ మండల అద్యక్షులు ఒంటెల కర్ణాకర్ రెడ్డి, జిల్ల మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న వెంకట్రాంరెడ్డి నేచర్ యూత్ క్లబ్ అద్యక్షులు కాసారపు పరుశురాం గౌడ్, మేకల ప్రభాకర్ యాదవ్, జన్నారం విద్యాసాగర్ బిజేపి పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు రాంకిషన్ పొన్నం శ్రీనివాస్ గౌడ్, పోచంపల్లి నరేష్, ఎంపిటిసిలు జవ్వాజి హరీష్, మడ్డి శ్యాంసుందర్, కాంగ్రెస్ బిజేపి నాయకులు పాల్గోన్నారు.

## గెలుపొందిన క్రీడాకారులకు బహుమతి ప్రధానోత్సవం చేసిన రక్తాని మల్లేష్

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆర్‌పిఎల్ గ్రామ స్థాయి క్రికెట్ టోర్నమెంట్స్‌ను నిర్వహించారు. ఈ క్రీడల్లో ప్రధమ బహుమతి గెలుపందిన జట్టుకు కాంగ్రెస్ నాయకులు రక్తని మల్లేశం సమకూర్చిన రూ.25 వేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ గ్రామీణ క్రీడలు యువత మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా తయారు కావడానికి ఎంతో దోహపదుడు తాయన్నారు. చదువుతో పాటు క్రీడల్లో సైతం రాణించాలన్నారు. ఈ కార్యమ్రకంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పొటోళ్ల శ్యామ్‌గౌడ్, రక్తని కృష్ణ, అంబటి చంద్రయ్య, గుంటిమీద అశోక్, బండారి కిషోర్, సిద్దగోని శ్రీకాంత్, దొంతరెడ్డి జగన్మోహన్‌రెడ్డి, పొట్టుల అశోక్, జక్కి నాగేష్, రాగి జగదీష్, మేకల కుమార్ తదితరులున్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పాటోళ్ల శ్యామ్‌గౌడ్

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలో అక్కన్న మాదన్న ఆలయ వార్షిక బ్రహ్మోత్స వాల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్ ఉత్స వాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహింఇచారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గోళి నరేందర్‌రెడి ్డ, సింగిల్‌విండో వైస్ చైర్మన్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, నాయకులు కాసుల ఆంజనేయులుగౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, టంటం జహాంగీర్, బద్దం వాసుదేవరెడ్డి, రామస్వామి శ్రీనివాస్‌రెడ్డి, పల్లా భాస్కర్‌రెడి ్డ, గాండ్ల రమేష్, ధర్మకర్తలు తదితరులున్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే



## కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*

బీబీనగర్ మండలం మహదేవపురం గ్రామంలో గల అక్కన్న మాదన్న ఆలయాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వార్షిక బ్రహ్మోత్స వాల్లో శనివారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా శివాలయంలో రుద్రాభిషేకం, నిర్వహించిన అనంతరం శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోటోళ్ల శ్యామ్‌గౌడ్, సందిగారి బస్వయ్య, ఆలయ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, ఎంపిటిసి గోళి నరేందర్‌రెడ్డి, టంటం భార్గవ్,

## నేడు దేవరకొండకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి రాక

*దేవరకొండ, మార్చి 09, ప్రభాతవార్త:*



రాష్ట్ర రోడ్డు భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి నేడు దేవరకొండ నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఉదయం 10.30 గంటలకు చింతపల్లి మండల కేంద్రానికి చేరుకొని రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసి, 11 గంటలకు సాయిబాబా ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 12 గంటలకు దేవరకొండ పట్టణంలో డిండి ఎక్స్‌రోడ్డు నుండి మైనంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు శనివారం ఎమ్మెల్యే బాలు నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## క్రీడా రంగంలో ఉన్నత స్థాయికి ఎదగాలి : జక్కి నగేష్



**బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త;** బీబీనగర్ మండలం రాఘవాపురం గ్రామంలో ఆర్‌పిఎల్-4 గ్రామీణ క్రికెట్ టోర్నమెంట్స్ మహా శివరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించారు. బిఆర్‌ఎస్‌వి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్ ది ్వతీయ బహుమతి కింద గెలుపొందిన జట్టుకు రూ.15 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యం కోసం దోహద పడుతాయన్నారు. గెలుపు, ఓటమీలను సమానంగా స్వీకరించి గెలుపు కోసం పాటుపడాలన్నారు. క్రీడాకారులను ప్రోత్స హించేందుకు క్రీడలను నిర ్వహించేందుకు ముందుకు వచ్చిన నిర్వాహాకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

*బీబీనగర్, మార్చి 9 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం మక్తా అనంతారం గ్రామంలో శివరాత్రి ఉత్స వాల్లో భాగంగా నిర్వహించిన కల్యాణోత్స వాల్లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమా మహేశ్వర స్వామి కల్యాణోత్స వంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మబోయిన కిలేందర్, బింగి ఐలయ్య, గారా వెంటకేశం, జంగయ్య, బాలబోయిన బాలనర్సి ంహా, ఎలిమినేటి బసవరెడ్డి, ధర్మబోయిన మహేష్, కిరణ్, శ్రీరామ్, జంగయ్య, నర్సి ంహా, ఐలయ్య, పెంటయ్య, సుధాకర్, బాలయ్య, మహేష్, జనార్ధన్, ప్రవీన్, భాను, చిన్న మాదగోని దశరథ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

*మఠంపల్లి మార్చి 9 ప్రభాతవార్త*



మహా శివరాత్రి సందర ్భంగా మండలవ్యాప్తంగా ఉన్న శివాలయాలలో శుక్రవారం రాత్రి శివపార్వతుల కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. ప్రసిద్ధ పుణ్యక్షేత్ర మైన మట్టపల్లి లక్ష్మి నరసింహస్వామి ఆలయానికి అనుసంధానంగా ఉన్న శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి 11.30ని.లకు స్వామి వారి కళ్యాణం దేవస్థానం అర ్చకులచే శాస్రోక్తంగా నిర్వహించారు. అనంతరం మహన్యాసపూర్వక ఏకాదశరుద్రాబిషేకములు, లింగోద్భవ కాల అభిషేకములు నిర్వహించారు. కళ్యాణాన్ని తిలకించేందుకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకొని కళ్యాణాన్ని తిలకించి తరించారు. వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ పాలకవర ్గంవారు అన్నిఏరా ్పట్లు చేశారు. ఈ కార్యక్రమాలలో ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, దేవస్థాన పాలకవర్గం, దేవాలయ అర్చకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నేషనల్ కో.ఆపరేటివ్ డాటా బేస్ పోర్టల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*



శుక్రవారం నల్లగొండ జిల్లా సహాకార కేంద్ర బ్యాంక్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంకు వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి న్యూఢిల్లీలోని కేంద్ర మంత్రి అమిత్‌షా ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ కో.ఆపరేటివ్ డేటాబేస్ పోర్టల్‌లో పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పూడి గుడిసె దగ్ధం

- రూ. 2లక్ష ఆస్తి నష్టం
- ఎంపిపి గోపాల్ ఆధ్వర్యంలో రూ.50 వేల ఆర్థిక సహాయం



**పాలకవీడు మార్చి 9 ప్రభాతవార్త;** విద్యుదాఘాతంతో పూడి గుడిసె దగ ్ధమైన సంఘటన పాలకవీడు మండలంలోని మీగడంపాడు తండాలో శుక్రవారం రాత్రి చోటు చేసకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మీగడంపాడుతండాకు చెందిన భూక్య బాబు తన 5గురు కుటుంబసభ్యులతో కలిసి శుక్రవారం సాయంత్రం మేళ్లచెరువు జాతరకు వెళ్లారు. రాత్రి 11 గంటల సమయంలో పూరి గుడిసెలోనుంచి ఒకేసారి మంటలు ఎగసిపడటంతో చుట్టు పక్కలవారు మంటలను చూసి ఆర్పడానికి ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది. ఇంటిలో ఉన్న బీరువా, టివి. ఇతర సామాగ్రితో సహా మొత్తం దగ్ధమైనట్లు తెలిపారు. ఎంపిపి గోపాల్ సంఘటన స ్థలానికి చేరుకొని బాధిత కుటుంబానికి తక్షణ సహాయం రూ.10 వేలు అందజేశారు. దీంతోపాటు గ్రామంలోని పులువురి సహకారంతో మరో రూ.50 వేలు సేకరించి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి గోపాల్ మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో బాదిత కుటుంబానికి త్వరలోనే ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు.

## దుర్గాభవాని మెడికల్ షాప్‌కు అధికారులు నోటీస్‌లు



**మఠంపల్లిలో కోడిన్ పాస్పేట్ సిరప్, నైట్రాజపం 10, టాబ్లెట్స్ దందా**

**మఠంపల్లి మార్చి 9 ప్రభాతవార్త ;** మఠంపల్లి మండలకేంద్రంలోని దుర్గా భవాని మెడికల్ షాప్‌లో నిషేధిత సిరప్‌లను, టాబ్లెట్స్‌ను నాలుగు రోజుల క్రితం అధికారులు పట్టుబడిచేసి సంబందిత నిషే ధిత మందులు సరపరా చేసిన పలు మెడికల్ ఏజెనీ ్సలపై కేసులు నమోదు చేసిన అధికారులు శనివారం వారికి నోటీస్‌లు జారీ చేశారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో డ్రగ్ అండ్ ఎక్సై ్జజ్ అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గా భవాని మెడికల్ షాప్‌లో 80 నిషేధిత కోడిన్ పాస్పేట్ సిరప్‌లు, నైట్రాజపం 150 టాబ్లెట్స్ దొరికాయని వాటిని సీజ్ చేసి సంబంధిత షాపు కోదాడ సాయిదుర్గా, వెంకటసాయి మెడికల్ ఏజెన్సీల మీద కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 18సి యాక్ట్ ప్రకారం లైసెన్స్ రద్దుచేసి షాప్ సీజ్ చేయడం జరగుతుందని వారు తెలిపారు. యవత బలహీనతను క్యాష్ చేసుకొని నిషేధిత మందులు అమి ్మతే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. అనంతరం మండలకేంద్రంలోని వివిధ మెడికల్ షాప్‌లలో సోదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ ఇన్‌స్పెక్టర్ సరేందర్, కోదాడ ఎక్సైజ్ ఎస్ఐ గోవర్దన్, మఠంపల్లి తహసిల్దార్

# కొండగట్టు ఘాట్ రోడ్డుపై ఆటో బోల్తా

-- పలువురికి గాయాలు

-- ఆటో న్యూట్రల్ గేర్ లో రావడమే కారణమా...???

మల్యాల, ప్రభాత వార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు ఘాట్ రోడ్ మార్గంలో శనివారం ఉదయం ఆటో బోల్తా పడిన సంఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట లోని మ్యాదరిపేటకు చెందిన గంధం జగన్ కు చెందిన టిఎస్ 19 టి 8085 నెంబర్ ట్రాలీ ఆటోలో బయలుదేరిన భక్తులు, వేములవాడ ఆలయంలో దర్శనం చేసుకుని కొండగట్టుకు వచ్చి దర్శనం అనంతరం తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో ఘాట్ రోడ్డు మూలమలుపు వద్ద ఆటో బోల్తా పడింది. అయితే ప్రమాదానికి డ్రైవర్ అజాగ్రత్తగా ఆటోను న్యూట్రల్ గేర్ లో నడపడం వలన సమీప రోడ్డు పక్కన గోడకు ఢీకొని ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. కాగా ఈ







సంఘటనలో గంధం అరవింద్ కు ఎడమచేతి విరిగి తీవ్రంగా గాయపడగా రాజేష్ అనే భక్తుడికి తలకు తీవ్రంగా గాయపడ్డారు. మిగిలిన వారందరికి స్వల్ప గాయాలు కాగా వారిని జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స జరుపుతున్నారు. మల్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

-- బాధితులకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ....

కొండగట్టు ఘాట్ రోడ్డు ప్రమాద విషయం తెలుసుకున్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే శంకర్ జగిత్యాల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించి సంఘటనకు గల కారణాలను తెలుసుకున్నారు.



# మంథని వార్త

## వేలాల మల్లన్న జాతరకు తరలివెళ్లిన భక్తులు

- భక్తులతో ప్రత్యేక బస్సులు

మంథని - ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మంథని గోదావరినది అవతలివైపున ఉన్న వేలాల మల్లన్న జాతరకు శనివారం మంథని ప్రాంతం నుండి వేలాదిమంది భక్తులు తరలివెళ్లారు. ఈ వేలాల జాతరకు మంథని మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు ఎడ్ల బండ్లపైన మంథని గోదావరినది దాటి అవతలివైపునకు జాతరకు వెళ్లారు. అదేవిధంగా ఆర్టీసీ అధికారులు మంథని బస్టాండ్‌నుండి వేలాల జాతరకు ప్రత్యేక బస్సులు నడిపించారు. వేలాలకు వెళ్లే భక్తులతో మంథని ప్రాంతం కిటకిటలాడింది.

## 12న కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

మల్యాల, ప్రభాత వార్త:

బిఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈనెల 12న కరీంనగర్ లో నిర్వహించే పార్లమెంట్ స్థాయి బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జీ మాజీ టూరిజం డెవలప్‌మెంట్ చైర్మన్ భూపతి రెడ్డి, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ కోరారు. శనివారం మల్యాల మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త పాటుపడాలని, అదే విధంగా కరీంనగర్ పార్లమెంట్ స్థాయి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని వారు కోరారు.

## సీఓఈ లో తల్లిదండ్రుల సమావేశం..

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



మండలంలోని ఎల్ యం డీ కాలనీలో గల తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల ప్రతిభా కేంద్రం సీఓఈ అల్గూనూర్ పాఠశాలలో తల్లి దండ్రుల సమావేశం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ జి.దేవేందర్ తెలిపారు. ఈ సమావేశంలో 100 మంది విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైనట్లుగా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు మంచిగా చదువుకొని పదవ తరగతిలో ఉత్తమ జిపీఏ సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని సూచించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ అధ్యక్షులు గడపరాజు, సదానందం, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివపార్వతుల కల్యాణం

హాలియా, మార్చి 09, ప్రభాతవార్త:

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా అనుముల మండలంలోని పేరూరు గ్రామంలో శ్రీస్వయంభూ సోమేశ్వరస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణాన్ని శనివారం తెల్లవారుజామున ఘనంగా నిర్వహించారు. అర్చకులు గంగపురం రాకేష్‌శర్మ అధ్వర్యంలో వేదమంత్రోచ్చారణ నడుమ స్వామివారి కల్యాణ తంతు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. భక్తులు శివ పార్వతులను దర్శించుకొని తమ మొక్కులను తీర్చుకుని కానుకలను సమర్పించారు. శివాలయంలో భక్తులు ప్రత్యేక పూజా, అర్చన, అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, దేవాదాయ శాఖ ఈవో వెంకటనారాయణ, కమిటీ సభ్యులు చెన్నబోయిన శ్రీనయ్య, యడవెల్లి సునిత, జానపాటి వెంకన్న, కొండోజు సైదాచారి, అంగోతు పాండునాయక్ తదితరులు ఉన్నారు.

## మహాత్ముడికి చేనేతల వినతి

చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో పాలకులు ఘోరంగా విఫలం చెందుతున్నారని, సత్వరం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం గాంధీ పార్కులోని మహాత్మాగాంధీ విగ్రహానికి విన్నవించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరించాలని, లేని పక్షంలో ఈ నెల 11న టెస్కో ఆఫీసు ముందు చేనేత కార్మికులతో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం నర్సింహా, వనం ధనుంజయ్య, గోశిక స్వామి, సుంకి రవి, గంజి మురళీధర్, పున్న వెంకటేశం, కాటబత్తిని బీమయ్య, బత్తుల చంద్రయ్య, దోర్నాల సత్తిబాబు, చక్రపాణి, వైకుంఠం, పురుషోత్తం, ధనుంజయ్య తదితరులున్నారు.

## చలివేంద్రం ప్రారంభం

చౌటుప్పల్, మార్చి 9 ప్రభాతవార్త

వేసవిలో ప్రజలు, ప్రయాణికుల దాహార్తిని తీర్చడం కోసం చలివేంద్రాలు ఎంతగానో దోహదపడుతాయని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని చిన్నకొండూరు రోడ్డు వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నాంపల్లి రాజయ్య-సావిత్రమ్మల జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు దాచేపల్లి ప్రకాష్‌గుప్తా, కటకం ప్రశాంత్, కొసనం రాంరెడ్డి, తిరందాసు జగన్, మొగుదాల రమేష్‌గౌడ్, బొబి ్లి మురళి, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, దేవరపల ్లి గోవర్ధన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాసచారి, చిలువేరు మంగయ్య తదితరులున్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న పిడిఎస్ బియ్యం పట్టివేత

మల్యాల, ప్రభాత వార్త:



కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని రాజారం సమీపంలో శనివారం అక్రమంగా మినీ వ్యాన్ లో రేషన్ బియ్యం తరలిస్తుండగా పట్టుకుని మల్యాల పోలీస్ స్టేషన్ కు తరలించారు. మానకొండూరు కు చెందిన గణేష్ అనే వ్యక్తి గత కొంత కాలంగా చొప్పదండి కేంద్రంగా అక్రమ రేషన్ బియ్యం దందా కొనసాగిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు దందా కొనసాగిస్తున్నట్లు అందుకున్న సమాచారం మేరకు పోలీసులు కథనం ప్రకారం శనివారం నిఘా వేసి వ్యాన్ ను పట్టుకున్నట్లు తెలిసింది. సుమారు 40 క్వింటాళ్ళ వరకు రేషన్ బియ్యం పట్టుబడినట్లు తెలిసింది. ఈ మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పెగడపల్లిలో వేడుకగా రథోత్సవం

పెగడపల్లి - ప్రభాతవార్త :



మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రం పెగడపల్లి, వెంగళాయిపేట శ్రీ రాజరాజేశ్వర ఆలయాల్లో శుక్రవారం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శివాలయాల్లో వేడుకగా రథోత్సవం, పూర్ణాహుతి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఆలయంలో పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సంఘ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎంపీకి వినతి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని యాదవ సంఘం అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ గంభీరావుపేట మండల కేంద్రంలోని యాదవ సంఘం నాయకులు శనివారం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందచేశారు. ఎంపీని కరీంనగర్‌లో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సంఘం అభివృద్ధికి ససహకరించాలని కోరారు. వినతిపత్రం అందచేసిన వారిలో యాదవ సంఘం అధ్యక్షులు మాడుగుల రాజయ్య, ఉపాధ్యక్షులు కోట పెద్ద భూమయ్య, గుడికాడి మహేష్, ప్రధాన కార్యదర్శులు గుడికాడి రాములు, సలహాదారులు కోట ఎల్లయ్య, గుడికాడి బాలయ్య, యాడారపు రాజు, గుడికాడి బుచ్చయ్యతో పాటు యాదవ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడాయి

### చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*



విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు పోటీ పరీక్షలు దోహదపడుతాయని నల్లగొండ జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రఖ్యాత స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ అర్గనైజర్ హమీద్‌షేక్ పట్టణస్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్యాల్లిగ్రఫీ పోటీలు నిర్వహించారు. వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేతులమీదుగా బహుమతులను అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ చిన్నారుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శ్రీపతి శ్రీనివాస్, సోమేష్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ

### నాలుగు తులాల బంగారం అపహరణ

*మిర్యాలగూడ, మార్చి 9 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డుకాలనీలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగు చూసింది. ఒన్‌టౌన్ సిఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన కసిరెడ్డి వెంకట్‌రెడ్డి ఈనెల 7న కుటుంబంతో సహా తిరుపతికి వెళ్లారు. దైవ దర్శనం అనంతరం శనివారం ఉదయం ఇంటికి వచ్చే సరికి ఇంటి తలుపులు తెరిచి ఉన్నాయి. ఇంట్లో బీరువా తెరిచిన దొంగలు అందులో దాచి ఉంచిన 4 తులాల బంగారం నగలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నల్లగొండ నుండి క్లూస్‌టీమ్, డాగ్‌స్కాడ్ బృందం సభ్యులు అదారాలు సేకరించగా బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## వేసవి కాలంలో ఆరోగ్యంగా ఉండాలి

### -సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్

*గుండాల ప్రభాతవార్త:*



వేసవి కాలంలో ప్రజలు, ప్రయాణికులు తగు జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ కోరారు. శనివరాం భువనగిరి జిల్లా కేంద్రంలోని బస్టాండ్‌లో తెలంగాణ ఎంఆర్‌పిఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ కార్యక్రమంను ఆయన ప్రారంభించి, మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు, ప్రయాణికులు వేసవికాలంలో ఆరోగ్యాన్ని హాని కలిగించే కూల్ డ్రింక్స్, ఐస్ క్రీం లాంటి వాటి జోలికి వెళ్లకుండా, మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, ఓఆర్ఎస్ లాంటి ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బస్ స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సుధాకర్ రెడ్డి, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది వెంకటేష్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో అతి పురాతన శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, లత దంపతుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంత్రం అభిషేకాలు నిర్వహించి అనంతరం వేద బ్రాహ్మణులు వేద మంత్రోచరణాలతో కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కళ్యాణోత్సవానికి హాజరైన ముఖ్యఅతిథులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోహన్‌బాబు నాయక్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య, మాజీ సర్పంచులు బిచ్చు నాయక్, ఓంకార్, నాయకులు సుగ్రీవ చారి, గురు శ్రీశైలం, కృష్ణ, జాగిళ్లపురం సతీస్, దేశ పాండే లక్ష్మి, జూపల్లి గౌరీనాథ్, దండబోయిన బాల మల్లయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేతపై కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ కుటుంబం దాడి.. ఇరువర్గాలపై కేసు నమోదు



వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం నర్సింహుల పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ భర్త బిఆర్ఎస్ నేత అమరగొండ విజేందర్ పై అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ అలుగువెల్లి నీరజ్ తో పాటు తండ్రి కోమల్ రెడ్డి, తల్లి సైతం ముగ్గురు శుక్రవారం దాడి చేయగా బాధితుడు శనివారం పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా అదే విధంగా ప్రత్యర్థి వర్గం విజేందర్ పై ఫిర్యాదు చేయడంతో ఇరువర్గాలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. అదే గ్రామానికి చెందిన ఎంపిటిసి భర్త సంఘ స్వరూప సమ్మయ్య గత ఆరు నెలల క్రితం గ్రామంలో బతుకమ్మ ఆడే స్థలంలో ఎంపిపి నిధులతో ఐ మాక్స్ లైట్లను నిర్మించాడు. దీని బిల్లు కోసం సమ్మయ్య పలుమార్లు మాజీ సర్పంచ్ నీరజ తండ్రిని అడిగిన తీర్మానం ఇవ్వకపోవడంతో ఆగ్రహించిన ఎంపిటిసి భర్త సమ్మయ్య మాజీ సర్పంచ్ తండ్రి కోమల్ రెడ్డి ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తుండగా ఆయన అడ్డుకుని పోలీసులకు పట్టించాడు. ఎంపిటిసి భర్త సమ్మయ్య కు బాధితుడు విజేందర్ సన్నిహితుడితో పాటు ట్రాక్టర్ ను పట్టించిన దానిలో నీ పాత్ర ఉందని ముగ్గురు దాడి చేసి గాయపరిచాడని బాధితుడు తెలిపారు.

మండలంలోని నర్సింహులపల్లి గ్రామానికి మాజీ టూరిజం చైర్మన్ గెల్లు శ్రీనివాస్ చేరుకుని బాధితుడు విజేందర్ ను శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ... కాంగ్రెస్ నేతలు సిఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో మంత్రి పొన్నం అండతో బిఆర్ఎస్ నేత లక్ష్యంగా పనిచేస్తున్నారని, పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించి విజేందర్ పై దాడి చేసి వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో తలపెట్టిన గౌడ సోదరుల ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని సిరిసిల్ల గౌడ సంఘం నాయకులు మెరుగు యాదగిరిగౌడ్, గుగ్గిల్ల జగన్‌గౌడ్, బుర్ర వెంకటేశంగౌడ్, కందుకూరి దేవదాస్‌గౌడ్‌లు పిలుపునిచ్చారు. శనివారం గంభీరావుపేట మండల కేంద్రంలోని గౌడ సంఘం నాయకులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మండలానికి చెందిన గౌడ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక గౌడ సంఘం నాయకులు బంగ్లా రాజుగౌడ్, దమ్ముగౌని శ్రీనివాస్‌గౌడ్, గుర్రం సుధాకర్‌గౌడ్, మొగిలాల దేవరాజుగౌడ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వెళ్ళొస్తాం రాజన్న... సల్లంగా చూడు రాజన్న





**- ముగిసిన మహాశివరాత్రి వేడుకలు - ఇంటి ముఖం పట్టిన భక్తులు**

**వేములవాడ, ప్రభాతవార్త:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి క్షేత్రంలో మూడు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి జాతర వేడుకలకు అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామివారికి ప్రత్యేక మొక్కులు చెల్లించుకొని శివరాత్రి ఉపవాసాలు, జాగరణ చేశారు. స్వామివారి సన్నిధిలో మూడు రోజుల పాటు గడిచి భక్తి శ్రద్ధలను చాటారు. గురువారం ప్రారంభమైన వేడుకలు శనివారంతో ముగిశాయి. దీంతో భక్తులు శనివారం ఇంటికి తిరుగు ముకం పట్టారు. వెళ్ళొస్తాం రాజన్న సల్లంగా చూడు రాజన్న అనుకుంటూ నెత్తి మీద ముల్లెలతో బస్టాండ్‌కు చేరుకొని తిరుగు ప్రయాణమయ్యారు. గత కొద్ది రోజుల నుంచి ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్, కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆర్డీఓ, డిఎస్పీ నాగేంద్ర చారి, సిఐ కరుణాకర్‌లు శివరాత్రి జాతర సమీక్ష సమావేశాల్లో తీసుకున్న పకడ్బందీ ఏర్పాట్లతో సఫలీకృతమయ్యారు. జిల్లా యంత్రాంగం ఇక్కడ జాతర ఏర్పాట్లను పర్యవేక్షించారు. మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్ ఆధ్వర్యంలో ఆలయ పరిసరాల్లో ఎక్కడ పారిశుధ్యం లోపించకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందిని అలర్ట్ చేస్తూ పటిష్ట చర్యలు తీసుకున్నారు. రెండు లక్షల పైచిలుకు భక్తులు స్వామివారి సేవలో తరించారు. ఆర్టీసీ బస్సులను వేములవాడ నుంచి ఇతర జిల్లాలకు, వేములవాడ బస్టాండ్ నుంచి ఆలయం వరకు సకాలంలో బస్సులను అందుబాటులో ఉంచడంతో భక్తులకు ఎక్కడ ఇక్కట్లు కలగలేదు. అదనంగా బస్టాండ్‌లు ఏర్పాటు చేసి, మెరుగైన రవాణా సౌకర్యాన్ని అందించారు. ప్రభుత్వ వైద్య సిబ్బంది ద్వారా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య అధికారి ఏర్పాట్లను పర్యవేక్షించారు. జాతర జరుగుతున్న సమయంలో నిరంతరం విద్యుత్‌ను అందించి, ఎక్కడ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా సెస్ అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. ప్రశాంత వాతావరణంలో జాతర దిగ్విజయంగా పూర్తి కావడంతో అన్ని శాఖల అధికారులు సంతోషం వ్యక్తం చేశారు.

## పెద్దపల్లి ఎంపీ టికెట్‌పైన ఆసంపల్లికి చిగురిస్తున్న ఆశలు

**- శివరాత్రి వేళ మంత్రి శ్రీధర్‌బాబు వెన్నంటే ఆసంపల్లి**





**మంథని - ప్రభాతవార్త:** పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ టికెట్ రేసులో ముందు వరసలో ఉన్న ప్రముఖ పారిశ్రామిక వేత్త నిర్మాత ఆసంపల్లి శ్రీనివాస్ పట్ల కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సానుకూలంగా ఉన్నట్లు తెలుస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ప్రకటించిన ఎంపి అభ్యర్థుల్లో పెద్దపల్లి స్థానం లేకపోవటంతో ఇక్కడ ఆశావాహుల్లో మరింత ఉత్కంఠ రేపుతుంది. చెన్నూరి ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కుమారుడు గడ్డం వంశీకృష్ణకు పెద్దపల్లి ఎంపి టికెట్‌కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న అధిష్టానం వద్ద వారికి అనుకూలంగా లేనట్లు తెలుస్తుంది. పెద్దపల్లి ఎంపీ టికెట్ మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలనే ఆలోచనలో అధిష్టానం ఉన్నట్లు తెలుస్తుంది. మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయిస్తే తప్పకుండా ఆసంపల్లి శ్రీనివాస్‌కు దక్కే అవకాశాలు ఉన్నాయి. ఆసంపల్లి శ్రీనివాస్‌కు ఎఐసిసి కార్యదర్శి రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి. మంత్రి శ్రీధర్‌బాబు ఆసంపల్లి శ్రీనివాస్ పేరును అదిష్టాన వర్గం వద్ద సూచించనట్లు సమాచారం. అదేవిధంగా శివరాత్రి పండుగ సందర్భంగా మంథనికి వచ్చిన మంత్రి శ్రీధర్‌బాబు వెన్నంటే ఆసంపల్లి శ్రీనివాస్ ఉండటంతో పాటు మంత్రితో పాటు కాళేశ్వరంలో, మంథనిలో శివరాత్రి పూజల్లో పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్‌బాబు ఆశీస్సులతో పాటు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆశీస్సులు తనకు ఉంటాయని పెద్దపల్లి పార్లమెంటు టికెట్ ఆశిస్తున్న ఆసంపల్లి శ్రీనివాస్ తెలిపారు.

# కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో భాహాభహి

**కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య వాగ్వాదం**

**ప్రోటోకాల్ వివాదంపై ఇరువర్గాల మధ్య గొడవ**

**మాజీ సిఎం కెసిఆర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఫోటోలతో ఉన్న బ్యాగులలో చీరల పంపిణీ ఘర్షణ**

**ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్ జోక్యంతో సద్దనిగిన వివాదం**





**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కుల పంపిణీలో కాంగ్రెస్,బిఆర్ఎస్ వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొని తోపులాట వారకు వెళ్లడంతో పోలీసులు ఇరు వర్గాలకు సర్ది చెప్పడంతో గొడవ సద్దుమణిగింది.జగిత్యాల జిల్లా కేంద్రంలోని అర్బన్,రూరల్ తహశీల్దార్ కార్యాలయాల ఆవరణలో శనివారం జగిత్యాల టౌన్,రూరల్,అర్బన్ మండలాలకు సంబంధించిన కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ 303 చెక్కులను పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇటీవల జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికల్లో బారాస రెబల్ అభ్యర్థి అడువాల జ్యోతికి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల మద్దతుతో గెలుపొందగా సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ కళ్యాణలక్ష్మి గురించి మాట్లాడిన విషయాన్ని జీర్ణించుకోలేక అక్కసుతో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ప్రస్తావించడంతో పాటు బారాస ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుందని,కాంగ్రెస్ ఇచ్చిన 6 గ్యారంటీల అమలు విషయం ఏమైందని మాట్లాడుతుండగా కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు.దీంతో ఒక్కసారిగా ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది.అంతే కాకుండా ఫ్లెక్సీలలో ప్రోటోకాల్ పాటించలేదని ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు.దీంతో ఒక్కసారిగా బిఆర్ఎస్,కాంగ్రెస్‌నాయకులు వేదిక మీద ఉన్న నేతలముందే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడంతో ఘర్షణ వాతావరణం నెలకొంది.ఏంజరుగుతుందో తెలియని పరిస్థితి రావడంతో ఇరువర్గాలను ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి శాంతింపజేశారు.సభలో ముఖ్య అతిథిగా ఉన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జోక్యం చేసుకుని సంక్షేమ పథకాల పంపిణీలో ఇటువంటి ఘర్షణ వాతావరణం మంచిది కాదని అందరూ సహకరించాలని సర్ది చెప్పడంతో వివాదం సద్దుమణిగింది.ప్రోటోకాల్ విషయంపై జిల్లా కలెక్టర్‌తో మాట్లాడుతానని లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు.ఇరువర్గాల ఆందోళనతో కొద్ది సేపు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిలిచిపోవడంతో పాటు లబ్దిదారులు సైతం అసహనానికి గురయ్యారు.అనంతరం లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.అలాగే కళ్యాణలక్ష్మి చెక్కులతో పాటు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ లబ్దిదారులకు కొద్ది దూరంలో మాజీ సిఎం కెసిఆర్,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ ఫోటోలు ఉన్న బ్యాగులలో చీరలు పంపిణీ చేయడానికి కారులో చీరలు తీసుకురాగా ఇక్కడ పంపిణీ చేయవద్దని,మరోచోట లేదా లబ్దిదారుల ఇండ్లకు వెళ్లి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు అడ్డుచెప్పడంతో బారాస నాయకులు తీవ్ర అభ్యంతరం తెలుపడంతో ఇరువర్గాల మధ్య మరోసారి గొడవ జరిగింది.జగిత్యాల టౌన్ సిఐ వేణుగోపాల్‌కు కాంగ్రెస్ నాయకులు కారులో చీరలు ఉన్నాయని వాటిని ఇక్కడి నుండి తరలించాలని చెప్పడంతో సిఐ జోక్యం చేసుకొని కారును అక్కడి నుండి తరలించగా గొడవ సద్దిమణిగింది.చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి,జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్,జగిత్యాల మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతిలక్ష్మణ్, ఎంపిపి మహేష్,కౌన్సిలర్లు దుర్గయ్య,నక్క జీవన్, ధర్మరాజు, శ్రీకాంత్, మల్లవ్వ, నాయకులు దేవేంధర్‌రెడ్డి,గాజుల రాజేంధర్,బొల్లి శేఖర్,జున్ను రాజేంధర్, మన్సూర్,గుండా మధు,చిట్ల అంజన్న,నేహాల్,మున్నా రఘువీర్‌గౌడ్, బీరం రాజేష్,గట్టు సతీష్,ఒళ్లెం మల్లేశం పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందని అపోహ సృష్టించే ప్రయత్నం చేయవద్దు

**- తాగు నీటికి ఇబ్బందులు లేవు**

**- శ్రీరాంసాగర్ నుండి 3 టీఎంసీల నీళ్లు మిడ్ మానేరుకు వచ్చాయి**

**- మంత్రి పొన్నం ప్రభాకర్**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లో నీటి ఎద్దడి ఉందని ఒక అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. వర్షాభావం వల్ల నీటిని పొదుపుగా వాడుకోవాలని చెబితే దానిని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వేసవి కాలం దృష్ట్యా తాగు, సాగు నీటికి నీటి ఎద్దడి రాకుండా ఉండడానికి రైతుల పంటలకు కూడా ఇబ్బందులు లేకుండా నీరు అధించాలని ఇప్పటికే నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి విజ్ఞప్తి చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సైతం సానుకూలంగా స్పందించారని తెలిపారు. తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని, ఇప్పటికే శ్రీరాం సాగర్ నుండి 3 టీఎంసీల నీళ్ళు మిడ్ మానేరుకు చేరుకున్నాయని, ప్రస్తుతం మిడ్ మానేరులో 12 టీఎంసీల వాటర్ ఉన్నాయని పేర్కొన్నారు. ఎల్ఎండీలో ప్రస్తుతం 7.5 టీఎంసీల వాటర్ ఉన్నాయి. మిడ్ మానేరు నుండి ప్రస్తుతం సాగు నీరు కోసం నీటిని విడుదల చేస్తున్నామని, ఏప్రిల్ 11 నుండి మిడ్ మానేరు నుండి ఎల్ఎండీకి తాగునీటి కోసం 2 టీఎంసీల నీటి విడుదల ఉంటుందని అధికారులు మంత్రి పొన్నం ప్రభాకర్‌కి వివరించారు. ఇప్పటికీ కరీంనగర్ ఎల్ఎండి, మిడ్ మానేరు నుండి గ్రామాలకు అందే తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు లేవని, ప్రస్తుతం మడ్ మానేరు, ఎల్ఎండీలలో ఉన్న నీరు భవిష్యత్ తాగు నీటికి ఎక్కడ కూడా ఇబ్బందులు ఉండవన్నారు. ఇప్పుడున్న నీరు జూలై 30 వరకు తాగు నీటికి లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇప్పటికే ప్రాజెక్టులకు సంబంధించిన ఇరిగేషన్ అధికారులు, మిషన్ భగీరథ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని నీటి ఎద్దడి లేకుండా అన్ని చర్యలు చేపట్టినట్టు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. 3 నెలల్లోనే మేమేదో నీటిని మొత్తం తోడేసినట్టు చెప్పే ప్రయత్నం చేస్తున్నారని, నీటి ఎద్దడి అపోహ సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి తెలిపారు. కరీంనగర్ ప్రజలకు ఎక్కడ కూడా నీటి కొరత రాకుండా చూసే బాధ్యత తమదని మంత్రి పొన్నం ప్రభార్ హామీ ఇచ్చారు. ఈ సంవత్సరం తీవ్ర వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా మాత్రమే కేవలం నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచిస్తున్నామన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం పొరపాటు కాదని, ఇప్పుడు నీటిని పొదుపుగా వాడుకుంటే వర్షాలు కురిసే వరకు కూడా తాగు నీటిని ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కరీంనగర్‌లో తాగు నీటికి ఇబ్బందులు ఉండకుండా చూడాలని పంచాయతీ రాజ్ ప్రిన్సిపాల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియతో పాటు, ఇరిగేషన్ అధికారులకు, మున్సిపాలిటీ అధికారులకు, నీటి పంపింగ్ విషయంలో ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతికి మంత్రి పొన్నం ప్రభాకర్‌కి ఆదేశాలు జారీ చేశారు.